ప్రజాశక్తి
మంగళవారం 11 జూన్ 2024 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



లాజరు స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న రమాదేవి

ప్రజల మన్ననలు పొందకుంటే..
ఓటమి తప్పదు..

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి
- కామ్రేడ్ లాజర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ప్రజల మన్ననలు పొందని ఏ ప్రభుత్వమైనా ప్రజల చేతిలో ఓడిపోక తప్పదని, అలాంటి పరిస్థితి రాకుండా ప్రస్తుతం గెలిచిన ప్రభుత్వాలు తగిన విధంగా వ్యవహరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి కోరారు. మండలంలోని పెద్దపులివర్రు గ్రామపంచాయతీ పరిధిలో గల అక్కివారిపాలెం గ్రామంలో సోమవారం కామ్రేడ్ గొర్రె ముచ్చు లాజరు ప్రథమ వర్ధంతి సభ జరిగింది. ముఖ్యఅతిథిగా డి.రమాదేవి పాల్గొని.. లాజరు స్థూపం వద్ద పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. రమాదేవి మాట్లాడుతూ సిపిఎం సభ్యునిగా లాజరు అనేక ఉద్యమ కార్యక్రమాలు చేపట్టి.. ఈ ప్రాంతంలో ప్రత్యేక గుర్తింపును పొందారని కొనియాడారు. పార్టీ నియమాలకు కట్టుబడి పనిచేసిన వ్యక్తిగానే కాక తన కుమారుడు సుధాకర్‌ను పార్టీకి అంకితం చేసి పార్టీలో పనిచేసేందుకు పూర్తిస్థాయి సభ్యులుగా మార్చిన వ్యక్తి లాజరు అని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేసి.. ఆయన ఆశయాలను సాధిద్దామని కొనియాడారు. గతంలో కూలిరెట్ల పెంపునకు జరిగిన పోరాటంలో లాజరు ▶ 7లో

'బాలినేని' భవిష్యత్‌పై
మళ్లీ ఊహాగానాలు



- జనసేనకు వెళతారనే ప్రచారాలతో సందిగ్ధం
- ఒంగోలు మేయర్, కార్పొరేటర్లతో రేపోమాపో భేటీ

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వైసిపి సీనియర్ నేత మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి రాజకీయ భవితవ్యంపై మళ్లీ ఊహాగానాలు మొదలయ్యాయి. లెక్కింపు జరుగుతుండగానే కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్లిపోయిన ఆయన హైదరాబాద్‌లోనే ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైసిపిలో ముఖ్య నేతలందరూ ఓడిపోయిన సంగతి తెలిసిందే. ఒంగోలులోనూ గడ్డు పరిస్థితులు ఉన్నట్లు గుర్తించిన ఆయన గెలుపు కోసం అన్ని రకాలుగా చెమటోడ్చారు. అన్ని ప్రయోగాలూ చేశారు. అయితే కూటమి గాలిలో ఆయనకూ పరాజయం ఎదురుకాక తప్పలేదు. రాష్ట్రంలో మొత్తం పోయినందున ఇప్పుడు బాలినేని కూడా పెద్దగా ఆందోళన చెందడం లేదని సమాచారం. అయితే ఇప్పుడు ఆయన భవితవ్యంపై పలు ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. జనసేనకు వెళతారనే ప్రచారం సోషల్‌మీడియాలో జోరుగా సాగుతోంది. దీనిపై ఆయనా స్పందించలేదు.

బాలినేనికి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌తో సన్నిహిత సంబంధాలున్నాయి. ప్రతికార దాడులకు పాల్పడవద్దంటూ జనసేన అధినేత ఇచ్చిన పిలుపుపై బాలినేని ట్విట్టర్‌లో స్పందించారు. జనసేన అధినేతను అభినందించారు. దీనిపై వెంటనే రాజకీయవర్గాల్లో కొత్త చర్చ లేచింది. మాజీ మంత్రి బాలినేని ప్రస్తుత పరిస్థితుల్లో జనసేన వైపు వెళతారా? తన కుమారుడి భవిష్యత్ కోసం కొత్త ఆలోచన ఏమైనా చేస్తున్నారా? అనే చర్చ రాజకీయ వర్గాల్లో విస్తృతంగా సాగుతోంది. వైసిపి అధినేత వైఎస్ జగన్ తీరుపై బాలినేని ఎన్నికలకు ముందు నుంచే తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు. ఎంపీ మాగుంటకు టిక్కెట్టు కోసం ఆయన చివరివరకూ అధినేతపై ఫైట్ చేశారు. టిక్కెట్ల వ్యవహారంలోనూ బాలినేని అసంతృప్తిగానే ఉన్నారు. కొన్ని పరిణామాల రీత్యా సర్దుబాటు చేసుకున్నారు. ఒంగోలులో ఇళ్ల పట్టాలకు నిధులు ఇవ్వకముందు బాలినేని జనసేనకు గానీ, తెలుగుదేశంలోకి గానీ వెళతారనే ప్రచారం సాగింది. మరో వైపు అప్పట్లో తెలుగుదేశం అధినేత చంద్రబాబు కూడా బాలినేని వస్తే పార్టీలోకి తీసుకునేందుకు ఆలోచించారని జిల్లానేతలు చెబుతున్నారు. జిల్లాలో ఎక్కడోచోట టిక్కెట్టు కేటాయించేందుకు చంద్రబాబు సంసిద్ధతను వ్యక్తం చేశారని కూడా చర్చ నడిచింది. అయితే బాలినేని పార్టీ వీడే నిర్ణయం తీసుకోలేదు. కొంతకాలం తర్జన భర్జన పడ్డారు. ఇళ్లపట్టాలకు నిధులు ఇవ్వడంతో సర్దుకున్నారు. ఇప్పుడు వైసిపి రాష్ట్రంలో ఘోరపరాజయం పొందింది. దీంతో ఆయన భవిష్యత్‌లో వైసిపిలో ఉంటే రాజకీయంగా ఇబ్బందులు పడతామనే ఆలోచనలో ఉన్నారా? అనేదీ చర్చగా మారింది. ఫలితాల తర్వాత వైసిపి అధినేత జగన్‌ను మాజీ మంత్రులు అందరూ కలిశారు. సమీప బంధువుగా ఉన్న బాలినేని మాత్రం కలవలేదు. ఓటమికి దారితీసిన పరిస్థితులపై కనీసం కూడా చర్చించలేదు. అధినేతకు దూరంగానే ఉన్నారు. ఒంగోలు పట్టణంలోనూ బాలినేని అనుచరులు భవిష్యత్‌పై ఆందోళన చెందుతున్నారు. తెలుగుదేశం నుంచి ప్రతికార చర్యలుంటాయనే దానిపై మల్లగుల్లాలు ▶ 7లో

మురుగు కాల్వల
మరమ్మతులు ఎప్పుడో?

- జిల్లాలో ప్రారంభమయిన వ్యవసాయ పనులు
- కాలువ మరమ్మతులకు వేసవి ముగిసినా టెండర్లు కూడా పిలవని వైనం
- ఏటా జిల్లాలోని డ్రైన్ల కారణంగా పంటను కోల్పోతున్న రైతులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వేసవి ముగిసింది. రుతుపవనాల రాకతో వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాలో రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించారు. వర్షాలు పడకముందే మురుగు కాలువల మరమ్మతులు చేయాల్సి ఉండగా నేటికీ అతీగతీ లేదు. గత ప్రభుత్వ హయాంలో సకాలంగా కాలువల మరమ్మతులు జరగక తుపాను సంభవించిన ప్రతిసారీ పంటలు ముంపునకు గురయి రైతులు నష్టపోతూ వచ్చారు. ఈ ఏడాది కూడా డ్రైన్ల మరమ్మత్తులకు ప్రతిపాదనలు పంపారు గానీ నేటికీ అనుమతులు రాలేదు. ఈ కారణంగా వేసవి ముగిసినా టెండర్లు కూడా పిలవని పరిస్థితి నెలకొంది. గతేడాది చేసిన డ్రైన్ల మరమ్మతులు బకాయిలు రూ.4 కోట్లు పైనే ఉన్నాయి. అవి విడుదల కాకపోతే కొత్తగా కాంట్రాక్టర్లు పనులు చేపడతారా.? అనే విషయమై సందేహాలున్నాయి.



గురప్పు డెక్కతో నిండిపోయిన పర్చూరు వాగు

ఈ నేపథ్యంలో జిల్లా నుంచి నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులు తక్షణ కర్తవ్యంగా రైతాంగ ప్రయోజనాలను కాపాడేలా జిల్లాలో విస్తారంగా ఉన్న మురుగు కాలువలు, పంట కాలువల మరమ్మతులపై దష్టి పెట్టాల్సి ఉంది. ఇందుకు కావాల్సిన నిధులను తక్షణమే విడుదల చేయించాల్సి ఉంది. జిల్లాలో వర్షాలు పడుతున్నాయి. జిల్లా రైతాంగం ఇప్పుడిప్పుడే వ్యవసాయ పనులు ప్రారంభించారు. ఈ మగశిర కార్తెలో వచ్చే మొదటి పౌర్ణమి నాడు ఏరువాక పట్టనున్నారు. ఈ ఏడాది వర్షాలు విస్తారంగా పడతాయని, పంటల సాగుకు అనుకూలమైన వాతావరణం ఉందని చెబుతున్నారు. అయితే గడిచిన నాలుగేళ్ల కాలంగా జిల్లాలో ఉన్న మురుగు కాలువల మరమ్మత్తులు సక్రమంగా జరిగింది లేదు. జిల్లా రైతులు ప్రతి ఏటా పంట చేతికి అందివస్తున్న సమయంలో సంభవిస్తున్న తుపానులు, వరదల కారణంగా పొలాలు నీట మునిగి తీవ్రంగా నష్టపోతున్నారు. వరదనీటిని వేగంగా దిగువకు తీసుకువెళ్లి సముద్రంలో కలిపే మురుగుకాలువలు ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోనందున పంటపొలాలు ముంపుకు గురవుతున్నాయి. భారీ వర్షాల కారణంగా సంభవించే వరదల వల్ల జిల్లాలోని ఎగువ ప్రాంతం నుంచి ▶ 7లో

చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యేలు



మరోసారి ముఖ్యమంత్రి పదవి చేపట్టబోతున్న నారా చంద్రబాబునాయుడుని సోమవారం టిడిపి రాష్ట్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లాకు చెందిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు...



ఘటనాస్థలంలో మృతిచెందిన లోహిత్‌కృష్ణ, సాయికృష్ణ



లోహిత్‌కృష్ణ (ఫైల్), సాయికృష్ణ (ఫైల్)

కబళించిన మృత్యువు

కరెంటు షాక్‌తో అన్నదమ్ములు మృతి ▶ 3లో

ప్రైవేటు పాఠశాలలు

అదనపు ఫీజు వసూలు చేస్తే చర్యలు

విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య అందించాలి: ఎంఈఓ

ప్రజాశక్తి-పొదిలి

ఈ ఏడాది విద్యా సంవత్సరంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాసులు అన్నారు. సోమవారం ఆయన తన సిబ్బంది, ఉపాధ్యాయులతో కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ప్రైవేటు పాఠశాలల వారు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ఇక్కడ ఒత్తిడి లేని విద్య, చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత చదువులు చదివిన ఉపాధ్యాయులు ఎటువంటి ఫీజులు లేని ఉచిత విద్య, మానసిక, శారీరక ఉల్లాసానికి క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. ఈ నెల 13 నుంచి పాఠశాలలు పున్ణ ప్రారంభం కానున్న నేపథ్యంలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు ప్రత్యేక కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఒకరోజు ముందుగా శానిటరీ వర్కర్స్, వంటవారు ముందుగా హాజరై పాఠశాలలను, పరిసరాలను శుభ్రం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు కిరణ్మయి, సుబ్బారెడ్డి, సుధాకర్, వీరభద్రాచారి, ఉపాధ్యాయులు శివారెడ్డి, సుబ్బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

హెచ్.ఎం.ఓ.పి. 178/2023

యర్రగొర్ల గురవయ్య ...... పిటీషనర్

వర్సెస్

యర్రగొర్ల గోవిందమ్మ అలియాస్ కాళ్యాణి ... రెస్పాండెంట్

టు,
యర్రగొర్ల గోవిందమ్మ అలియాస్ కళ్యాణి,
తండ్రి: సిరిమల్ల ఏడుకొండలు, హౌసింగ్‌బోర్డు,
లైన్11, ఫ్లెచ్చింగ్ హౌస్, ఒంగోలు టౌన్ అండ్
మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు హెచ్.ఎం.ఓ.పి.ని పిటటీషనర్ రెస్పాండెంట్

పైన కోర్టులో విడాకుల నిమిత్తం కేసు దాఖలు చేసియున్నారు. కోర్టు వారు పై కేసులో రెస్పాండెంట్‌కు నోటీసులు ముట్టని కారణంగా పేపరు ప్రకటన కొరకు ఆర్డర్ వేసియున్నారు. కావున నీవు తేదీ: 26-06-2024న ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో స్వయముగా కానీ, వకీలు ద్వారా కానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 26-06-2024
మార్కాపురం

కడియం రామయ్య
అడ్వకేట్, మార్కాపురం

ఒంగోలు ఒకటవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

A.S NO:79/2022

షేక్ జానీభాషా .... అప్పిలెంట్

వర్సెస్

వల్లబరెడ్డి బాలకృష్ణ @ ఏడుకొండలు & ఇతరులు ..... రెస్పాండెంట్స్

To
R12) చామల మస్తయ్య, తండ్రి వెంకట సుబ్బయ్య, నూతలపాడు గ్రామం, పరుచూరు మండలం.
R19) పిడపర్తి జయలక్ష్మి, భర్త రామలింగారెడ్డి, అంకిరెడ్డిపాలెం గ్రామం, ఇంకొల్లు మండలం

O.S.No.31/2007 పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు వారు ఇచ్చిన జడ్జిమెంట్ మరియు డిక్రి మీద అప్పిలెంట్ పై నెంబరున మీ పై అప్పిలు చేయగా మీకు నోటీసు నిమిత్తం తేది: 26-06-2024 న ఉదయం 10 గంటల 30 నిముషములకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడును.

// కోర్టు వారి అనుమతితో //

ఇట్లు
పులిపాక రఘురాం,
అడ్వకేట్
ఒంగోలు/బాపట్ల
Mob: 9849744524

ఒరిజినల్ దస్తావేజు పోయినది.

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు టౌన్-524002, శంకరు పబ్లిక్ పాఠశాల ఎదురు, ఉస్మాన్ సాహెబ్ పేట, శ్రీ సాయి నిలయం, ఇంటి నెం.4-1-715, ఇమ్మడిశెట్టి వెంకటరత్నం గారి భార్య శ్రీమతి ఇమ్మడిశెట్టి సుబ్బరత్నం (ఆధార్ నెం.6083 4743 6684) అను నేను తేది. 06-01-2024న, ఒంగోలులోని లంబాడి డొంక వద్ద ఉన్న రత్నం టవర్స్ వద్ద నా వద్ద ఉన్నట ువంటి నా భర్త గారు ఇమ్మడిశెట్టి వెంకటరత్నం తండ్రి శ్రీరాములు సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవించుచూ తేది. 16-07-1984న విక్రయం పొందినటువంటి దస్తావేజు నెం.2913/1984 ఒంగోలు స.రి. వారి కార్యాలయములో రిజిష్టరు అయినటువంటి ఒరిజినల్ దస్తావేజు పోయినది. నా భర్త గారు తేది.02-10-2006న మరణించియున్నారు, ఆయన మరణానంతరం నాకు హక్కు భుక్తములు స్వాధీనానుభవముల గల సదరు ఒరిజినల్ దస్తావేజు నెం.2913/1984 దొరికిన వారు ఈ చిరునామాకు గాని, ఫోన్ నెంబరుకు గాని తెలియ పరచవలసినదిగా కోరుతున్నాను

స్థలం: ఒంగోలు
తేది 10-06-2024

ఇట్లు.
ఇమ్మడిశెట్టి సుబ్బరత్నం
సెల్ నెంబర్:**9848516256**

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఎస్.ఓ.పి.నెం:03/2024

1.అమిరిశెట్టి రాజ్యలక్ష్మి. భర్త: లేట్ వెంకట రాము
2. అమిరిశెట్టి కావేరి, తండ్రి: లేట్ వెంకట రాము భర్త: కడియాల మద్దిలేటి
3.అమిరిశెట్టి కాశీశ్వరి, తండ్రి: లేట్ వెంకట రాము ... పిటీషనర్లు
(పిటీషనర్ 1 మరియు 3ల నివాసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా, మార్కాపురం గ్రామం)
(2వ పిటీషనర్ నివాసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లా, పాణ్యం గ్రామం)

వర్సెస్

నిల్ .... రెస్పాండెంట్లు

పబ్లిక్ నోటీసు

1వ పిటీషనరు భర్త 2 మరియు పిటీషనర్ల తండ్రి అయిన లేట్ అమిరిశెట్టి వెంకటరాము గారు తేదీ:22-10-2023 ఇంటే స్టేటుగా గతించగా ఆయన వారసులుగా పిటీషనర్లను తీర్మాణం చేసి వారి పేరున సక్షషన్ సర్టిఫికేట్ మంజూరు చేయకోరుతూ పై నెంబరు పిటిషన్‌ను పైన తెలిపిన కోర్టులో దాఖలు చేసినందున ఆ మేరకు పిటీషనర్ల పేరున సక్షషన్ సర్టిఫికెట్ మంజూరు చేయుటలో ఎవ్వరికైనా ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో పై కోర్టు వారి ఎదుట తేదీ: 28-06-2024 ఉదయం 10:30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కునేది. లేనిచో సదరు పిటీషన్‌ను పై కోర్టు వారు అనుమతించబడునని గ్రహించేది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

జి.ఎన్.నవీన్‌కుమార్
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.పి. 64/2023

సుంకరి వెంకటశివ ..... పిటీషనర్

వర్సెస్

కోల శ్రీనివాసరావు
అలియాస్ పాండు మరియు ఇతరులు..రెస్పాండెంట్లు

టు,
ఉప్పులూరి దేవేంద్రచారి, తండ్రి: నారాయణచారి,
వయసు: 28 సం॥, హిందూ, వ్యాపారం,
నివాసం: భూపతిపల్లి గ్రామం,
మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా.

నోటీసు

పై నెంబరు గల ఐ.పి.లో నీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ జారీ కాబడి యుండలేదు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం తెలియజేయునది ఏమనగా తేదీ: 25-06- 2024న ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా కానీ లేదా వకీలు ద్వారా కానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనేది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

బత్తినేని వెంకటేశ్వర్లు
అడ్వకేట్, మార్కాపురం.

ఒంగోలు ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 21/2024

మన్నం వెంకట శేషయ్య .... వాది

వర్సెస్

గోగినేని మాధవి లత వగైరా ...ప్రతివాదులు

నోటీసు

To
D2)
గోగినేని వినీల, తండ్రి గోగినేని చంద్రశేఖర రావు, భర్త పచ్చాయల్లమంద రావు, డోర్ నెంబర్ 10-10, ఏలూరివారి పాలెం గ్రామం, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా.

వాది తనకు కీర్తిశేషులు గోగినేని చంద్రశేఖర రావు నుండి రావలసిన ప్రాంసరీ నోటు బాకీ కై ప్రతివాదులపై దావా ను దాఖలు చేయగా 2 వ ప్రతివాది అయిన మీరు నోటీసు ముట్టనందున, ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా తేది 20-06-2024 న ఉదయం 10:30 కి మీరు గాని లేక మీ అడ్వకేట్ ద్వారా గాని, శ్రీ కోర్టు వారి ముందు హాజరై మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీ పరోక్షమున విచారణ జరుగునని గ్రహించగలరు.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

తేది : 10-06-2024
ఒంగోలు

ఇట్లు
పత్తిపాటి రామమూర్తి
వాది తరపు అడ్వకేట్ ఒంగోలు
సెల్ ఫోన్ నెం : **9849335376**

ఒంగోలు ఒకటవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

IA NO:753/2022
IN
OS NO:79/2022

షేక్ జానీభాషా ....పిటిషనర్

వర్సెస్

వల్లబరెడ్డి బాలకృష్ణ @ ఏడుకొండలు & ఇతరులు ... రెస్పాండెంట్స్

To:
R12) చామల మస్తయ్య, తండ్రి వెంకట సుబ్బయ్య, నూతలపాడు గ్రామం, పరుచూరు మండలం.
R19) పిడపర్తి జయలక్ష్మి, భర్త రామలింగా రెడ్డి, అంకిరెడ్డిపాలెం గ్రామం, ఇంకొల్లు మండలం.

పైనెంబరు అప్పీలు లో ఐ.ఏ.నెంబరు: 753/2022 న, పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ వారు O.S.No.31/2007లో ఇచ్చిన డిక్రీని స్టే చేయమని కోరినందున మీకు నోటీసు నిమిత్తం తేది: 26-06-2024న ఉదయం 10 గంటల 30 నిముషములకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడును.

// కోర్టు వారి అనుమతితో //

ఇట్లు
పులిపాక రఘురాం,
అడ్వకేట్
ఒంగోలు/బాపట్ల
Mob: 9849744524

జనరల్ నోటీసు

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఎస్.ఓ.పి. 4/2024

1. నల్లబోతుల పద్మ
2. పిక్కిలి శివకుమారి
3. పిక్కిలి యతీష్‌బాబు ...... పిటీషనర్స్

వర్సెస్

నిల్ .... రెస్పాండెంట్

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా యర్రగొండపాలెం మండలం, జంగంవారిపల్లె కాపురస్తురాలు పిక్కిలి లక్ష్మిదేవి అను ఆమె యర్రగొండపాలెం భారతీయ స్టేట్ బ్యాంకులో ఖాతా నెం: 11585193800 నందు రూ. 14,47,700-12, ఖాతా: 30940749842 నందు రూ. 2,40,283-00, ఖాతా: 11585222551 నందు రూ. 32,811-20లు మొత్తం రూ. 17,10,794-32లు డిపాజిట్ చేసి తదుపరి 17-02-2021వ తేదీన ఇంటేస్టేట్‌గా మరణించినది. సదరు డిపాజిట్ అమౌంట్ రూ. 17,10,794-32లను ఆమె వారసులు అయిన పిటీషనర్లు తీసుకొనుటకు సక్షషన్ సర్టిఫికెట్ కోరుతూ పై నెంబరు ఎస్.ఓ.పి.ని దాఖలు చేసినందున ఇందు విషయమై ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల 04-07-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ తెలియజేసు కొనవలసినది. లేని యెడల పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 04-07-2024
మార్కాపురం

కె.అచ్చిరెడ్డి
న్యాయవాది, మార్కాపురం.

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో

ఓ.ఎస్. 12/2018

అచ్యుత నాగమణి ..... వాది

వర్సెస్

పోలిశెట్టి సుబ్బరత్నం చనిపోయినందున వారసులు
పోలిశెట్టి మంజుల వగైరా ...... ప్రతివాదులు

టు,
పోలిశెట్టి సబ్బరత్నం చనిపోయినందున వారసులు
1. పోలిశెట్టి మంజుల, భర్త: పోతూరి రత్నంబాబు తండ్రి: పోలిశెట్టి సుబ్బరత్నం, వయసు: సుమారు 46 సం॥
2. పోలిశెట్టి మాధురి, భర్త: శిఖాకొల్లి శ్రీనివాస్ తండ్రి: పోలిశెట్టి సుబ్బరత్నం, వయసు సుమారు 46 సం॥
పై వారందురూ హిందూ, గృహిణీలు,
నివాసం: ఇంటి నెం: 7-1-33, సాయిబాబా గుడి ఎదురు లైను, హరేరామ బజారు, ఒంగోలు టౌన్, మరియు పోస్టు, ప్రకాశం జిల్లా.

దావా సమన్లు

పై దావాను ఈ దావాలోని వాది దావా మొత్తము రాబట్టుకొను నిమిత్తం పై దావాను దాఖలు చేసి యున్నాడు. సదరు దావాలో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపిననూ మీరు పై అడ్రసులో ఉండి కూడా ఉద్ధేశపూర్వకంగా తీసుకొనియుండలేదు. కోర్టు వారు మీ యొక్క హాజరు నిమిత్తం సదరు దావాను 26-06-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కనుక మీరు సదరు తేదీ 26-06-2024 ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు గారి ద్వారా గానీ పై హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల పై దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 26-06-2024
మార్కాపురం

ఇట్లు
ఇమ్మడిశెట్టి నాగేశ్వరరావు
వాది తరపు అడ్వకేట్
మార్కాపురం.

టెండరు ప్రకటన
గ్రామపంచాయితీ కార్యాలయము,
చినపరిమి.

ఆర్.ఓ.సి.నెం:**09/2024** తేది:**10.06.2024**

బాపట్ల జిల్లా, చుండూరు మండలం, చినపరిమి గ్రామపంచాయితీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూలు లో చూపిన సామానులు సరఫరాచేయుట కొరకు సీల్డ్ టెండర్లు గ్రామపంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గానీ ది. 20-06-2024 తేది మధ్యాహ్నం 03-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 03-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలులో తెలిపిన ధరావత్తు చెల్లించిన రసీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయ పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం	వివరములు	ధరావత్తు రూ
1.	2024-25 సం.నకు పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట.	200.00.
2.	2024 - 25 సం.నకు పంచాయితీకి అవసరమగు చేతిపంపు సామానులు సరఫరా చేయుట.	200.00..
3.	2024 - 25 సం. నకు పంచాయితీకి అవసరమగు స్టేషనరి సామానులు సరఫరా చేయుట	200.00..

స్థలం: చినపరిమి,
తేది: 10-06-2024.

(సం/-) ఎ.శ్రీనివాసరెడ్డి,
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ,చినపరిమి.

టెండరు ప్రకటన
గ్రామపంచాయితీ కార్యాలయము,
యడ్లపల్లి.

ఆర్ఓసి.నెం:**14/2024** తేది:**10-06-2024**

బాపట్ల జిల్లా, చుండూరు మండలం, యడ్లపల్లి గ్రామపంచాయితీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూలు లో చూపిన సామానులు సరఫరాచేయుట కొరకు సీల్డ్ టెండర్లు గ్రామపంచాయితీ కార్యాలయం లో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 20.06.2024 తేది మధ్యాహ్నం 03-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 03-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలులో తెలిపిన ధరావత్తు చెల్లించిన రసీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయ పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం	వివరములు	ధరావత్తు రూ
1.	2024 -25 సం.నకు పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	200.00.
2.	2024 - 25 సం.నకు పంచాయితీకి అవసరమగు చేతిపంపు సామానులు సరఫరా చేయుట.	200.00..
3.	2024 - 25 సం. నకు పంచాయితీకి అవసరమగు స్టేషనరీ సామానులు సరఫరా చేయుట.	200.00..

స్థలం: యడ్లపల్లి,
తేది: 10-06-2024.

(సం/-) పి.నేతాజీ,
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ,యడ్లపల్లి.

వరకట్న వేధింపులు తాళలేక ..

ఉరేసుకొని వివాహిత మృతి

- అనాధగా మారిన చిన్నారి
- మార్టూరు మండలం బొల్లాపల్లిలో ఘటన



గిరీషా(ఫైల్)

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

వరకట్న వేధింపులు తాళలేక ఓ వివాహిత ఉరి వేసుకొని మృతి చెందింది. ఈ ఘటన మార్టూరు మండల పరిధిలోని బొల్లాపల్లి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. మార్టూరు అర్బన్ సిఐ ఎస్‌వి.రాజశేఖరరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. దర్శి పట్టణం ఎన్‌ఎస్‌పి కాలనీ సమీపంలోని చెంచుల బజార్‌కు కొప్పెర పెద అంజయ్య, సుంకమ్మ దంపతుల రెండో కుమార్తె గిరీషా (21)కు బొల్లాపల్లి గ్రామానికి చెందిన విభూది వీరయ్య చిన్న కుమారుడు అంకారావుతో ఆరేళ్ల క్రితం



మృతిచెందిన గిరీషా

వివాహమైంది. వారికి నాగేళ్ల కుమారుడు ఉన్నాడు. అయితే పెళ్లయిన దగ్గర నుచి భర్త అంకారావు, అత్త మార్తమ్మ, బావ హనుమంత రావు అదనపు కట్నం కోసం గిరీషాను వేధింపులకు గురి చేస్తున్నారు. ఇటీవల కాలంలో వేధింపులు ఎక్కువ కావడంతో తన కుమారుడితో కలిసి గిరీషా తన పుట్టింటికి వెళ్లింది. కొద్దిరోజులుగా తర్వాత మృతురాలి భర్త, అత్త దర్శికి వచ్చి గిరీషాతో గొడవ పెట్టుకున్నాడు. అనంతరం గిరీషా కుమారుడు యేసుదయను బలవంతంగా బొల్లాపల్లి తీసుకొచ్చారు. ఈ క్రమంలో కుమారుడి కోసం గిరీషా ఇటీవల భర్త ఇంటికి వచ్చింది. భర్త,అత్త,బావ కలిసి గిరీషాను అదనపు కట్నం తీసుకు రావాలని మళ్లీ వేధింపులకు గురిచేశారు. అనంతరం గిరీషాను ఒక్కదానినే ఇంట్లో ఉంచి వారంతా నిద్రపోయేందుకు తమ బంధువులకు ఇంటికి వెళ్లారు. అర్ధరాత్రి సమయంలో గిరీషా ఫ్యాన్‌కు ఉరివేసుకొని వేలాడుతూ కనిపించడాన్ని స్థానికులు గమనించారు. కిటికి తలుపులు పగులగొట్టి చిలకలూరిపేటలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే గిరీషా మతి చెందినట్లుగా నిర్ధారించారు. సమాచారం అందుకున్న సిఐ రాజశేఖరరెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మతురాలి తండ్రి పేద అంజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతురాలి భర్త అంకారావు, అత్త మార్తమ్మ, బావ హనుమంతరావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టిడిపి కార్యకర్తపై గొడ్డలితో దాడి

ప్రజాశక్తి-దొనకొండ

టిడిపి కార్యకర్తపై వైసిపి కార్యకర్త గొడ్డలితో దాడి చేసి గాయపరిచిన ఘటన మండల పరిధిలోని కట్టకిందపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... కట్టకిందపల్లి గ్రామానికి చెందిన పోలు కోటేశ్వరరావు సార్వత్రిక ఎన్నికల్లో వైసిపికి వంద ఓట్ల మెజార్టీ వస్తుందని భావించాడు. అయితే కేవలం 25 ఓట్ల మెజార్టీ మాత్రమే వచ్చింది. మెజార్టీ తగ్గడానికి టిడిపి కార్యకర్త కాటే చెన్నకేశవులు కారణంగా బావించాడు. ఈ క్రమంలో చెన్నకేశవులు గ్రామంలో టీ కొట్టు వద్ద కూర్చొని ఉండగా కోటేశ్వరరావు గొడ్డలితో దాడి చేశాడు. దీంతో ఆయన తలకు తీవ్ర గాయమైంది. క్షతగాత్రుడిని బంధువులు పోలీస్ స్టేషన్ వద్దకు తీసుకెళ్లారు. స్పందించిన ఎస్ఐ వెంటనే చెన్నకేశవులును దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించాడు. బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంపత్‌కుమార్ తెలిపారు.



మంటలు వచ్చిన కారు ఇదే..

కారులో మంటలు

ప్రజాశక్తి -ఒంగోలు క్రైం : కారులో మంటలు రావడంతో హుటాహుటిన ఫైరింజన్ వచ్చి.. ఆర్పేసిన ఘటన స్థానిక గాంధీరోడ్డు ఎంట్రన్స్‌లోని సెంట్రల్ కేఫ్ వద్ద సోమవారం జరిగింది. సెంట్రల్ కేఫ్ వద్ద ఓ కారు ఇంజిన్ నుంచి మంటలు రావడం స్థానికులు గమనించారు. వెంటనే అగ్నిమాపక శాఖకు ఫోన్ చేశారు. అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్‌తో హుటాహుటిన అక్కడికి వచ్చిన మంటలు ఆర్పేశారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ రాజీనామా

ప్రజాశక్తి -దర్శి : దర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి ఎస్‌కె.షకీలా సోమవారం రాజీనామా చేశారు. గతంలో వైసిపి అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ సిఫారసుతో షకీలా చైర్మన్ పదవిని చేపట్టారు. ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం అధికారంలో రావడంతో షకీలా తన పదవికి రాజీనామా చేశారు.

రేషన్ సరుకుల పంపిణీలో

అవకతవకలకు పాల్పడితే చర్యలు



లబ్ధిదారులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ గఫార్

ప్రజాశక్తి -కనిగిరి

నిత్యావసరాల పంపిణీలో అవకతవకలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవనిమున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. కనిగిరి పట్టణంలోని కాశిరెడ్డి నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో నిత్యవసర వస్తువుల పంపిణీ వాహనాన్ని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం నిత్యావసర వస్తువులు తీసుకునే లబ్ధిదారులతో మాట్లాడారు. నిత్యవసర వస్తువుల పంపిణీలో అవకతవకల గురించి క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు. అనంతరం గఫార్ మాట్లాడుతూ ప్రభుత్వాలు సబ్సిడీపై పేదలకు నిత్యవసరాలు పంపిణీ చేస్తుంటే కొంతమంది దళారులు అవకతవకలకు పాల్పడి అవి ప్రజలకు అందకుండా చేస్తున్నారన్నారు. నిత్యావసరాలు పేదలకు తప్పక అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మురళి, శ్రీను, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు ..

ఇనుపరాడ్డు తగిలి వ్యక్తి మృతి



మృతిచెందిన నరసింహారావు

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రమాదవశాత్తు ఇనుప రాడ్డు తగలడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని తిప్పాయపాలెం గ్రామ సమీపంలోనున్న కోల్డ్ స్టోరేజీలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... మార్కాపురం పట్టణానికి చెందిన పెరుమాళ్ల నరసింహారావు (60) అనే వ్యక్తి నూతనంగా నిర్మిస్తున్న కోల్డ్ స్టోరేజీలో ప్లంబర్ పనులు చేసేందుకు ఒప్పందం కుదుర్చు కున్నారు. ఈ క్రమంలో పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు ఇనుపరాడ్డు తగలడంతోపై నుంచి పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న మార్కాపురం రూరల్ ఎస్ఐ వెంకటేశ్వరనాయక్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అక్కడ పనిచేస్తున్న కార్మికులను అడిగి తెలుసుకున్నారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కబళించిన మృత్యువు

విద్యుత్ షాక్‌తో అన్నదమ్ములు మృతి

ప్రజాశక్తి-గిద్దలూరు

విద్యుత్ షాక్ తగిలి ఇద్దరు అన్నదమ్ముళ్లు మృతిచెందిన ఘటన పట్టణంలో సోమవారం చోటుచేసుకుంది. శీలం గోపీకృష్ణ ముండ్లపాడులో సప్లయర్స్ నిర్వహిస్తున్నారు. ఇతనికి ఇద్దరు కుమారులు శీలం లోహిత్ క్రిష్ణ(18) శీలం సాయిక్రిష్ణ(16). సప్లయర్స్ పనులను తండ్రికి తోడుగా వీరిద్దరు కూడా చేస్తుంటారు. పట్టణంలోని హెచ్‌పి పెట్రోల్ బ్యాంకు సమీపంలోని ఓ శుభకార్యానికి ఆటోలో సప్లయర్స్ సామాన్లు తరలించారు. వాటిని లోహిత్ క్రిష్ణ, సాయిక్రిష్ణ సోమవారం తిరిగి షాపునకు ఆటోలో తీసుకు వెళుతున్న క్రమంలో పక్కనే ఉన్న విద్యుత్ నీటి మోటారు వైర్లు ఆటోకు తాకాయి. దీంతో ఆటోకు విద్యుత్ సరఫరా కావడంతో ఆటోలో ఉన్న అన్నదమ్ములిద్దరూ షాక్‌కు గురయ్యారు. వీరిద్దరినీ కుటుంబ సభ్యులు ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించగా అప్పటికే మతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. వీరి స్వగ్రామం గిద్దలూరు మండలంలోని ముండ్లపాడు. లోహిత్‌కృష్ణ ఐటిఐ (ఎలక్ట్రికల్) ఫస్ట్ఇయర్, సాయిక్రిష్ణ పదోతరగతి పూర్తి చేశాడు. ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నారాయణస్వామి ఆలయ ఆదాయం 2.54 లక్షలు

సిఎస్ పురంరూరల్ : మిట్టపాలెం నారాయణస్వామి ఆలయ ఆదివారం ఆదాయం రూ.2,54,213 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి గిరిరాజు నరసింహ బాబు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్వామివారి దర్శనం టికెట్లు అమ్మకం ద్వారా 1,01,000, లడ్డూ ప్రసాదం అమ్మకం ద్వారా రూ.30,150, శాశ్వత అన్నదానం నిర్వహణకు దాతలు ఇచ్చిన విరాళాలు రూ.1,12,031, ఇతర విరాళాలు రూ.11,032 వచ్చినట్లు ఇఒ తెలిపారు. శాశ్వత అన్నదాన పథకం నిర్వహణకు పశ్చిమగోదావరి జిల్లా, తణుకు కు చెందిన మాదారపు నారాయణ సుబ్బలక్ష్మి దంపతులు రూ.25,000 విరాళంగా ఇచ్చినట్లు ఇఒ తెలిపారు.

నూతన ప్రభుత్వమైనా ప్రజాసమస్యలు పరిష్కరించాలి

ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

నూతన ప్రభుత్వమైనా ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఐద్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి కోరారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో వివిధ సంఘాల నాయకులతో సోమవారం సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు వివరించారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వ తీసుకోవాల్సిన చర్యలు, ఆయా రంగాల్లో నెలకొన్న సమస్యలపై చర్చించారు. గ్రామాల్లో జగనన్న కాలనీలో కనీస మౌలిక వసతులైన రహదారులు లేక లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోలేకపోయారని అన్నారు. దీనిపై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు తగిన కార్యచరణ రూపొందించాలని అన్నారు. పంచాయతీలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని కోరారు. జనాభా ప్రాతిపదికన గ్రామాల్లో తగిన సిబ్బందిని నియమించాలని అన్నారు. సిబ్బందికి అందాల్సిన అల వెన్సులు సకాలంలో విడుదల అయ్యే విధంగా చర్యలు చేపట్టేందుకు భవిష్యత్తు కార్యాచరణ చేపట్టాల్సి ఉంటుందని సూచించారు. ట్రైరు బండ్ల యజమానులు నిరంతరం ఇసుకరీచుల నుండి ఇసుక తీసుకొని విక్రయించుకునే విధంగా ప్రభుత్వ తగిన వ్యసులుబాటు కల్పించాలని, ఆటంకాలు తొలగించే విధంగా అధికారులకు విన్నవించాల్సిన ఆవశ్యకత ఉందని సమావేశంలో చర్చించారు. రైతులకు సకాలంలో ఎరువులు, పురుగు మందులు అందే విధంగా చూడాలని అన్నారు. కౌలుదారులకు కౌల గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. కౌలు రైతులకు వ్యవసాయ రుణాలు సకాలంలో విడుదల చేసే విధంగా సంబంధిత అధికారులను కోరారు. అంగన్‌వాడీ కార్యకర్తలు 43 రోజులపాటు ధర్నా చేసినప్పటికీ గత ప్రభుత్వం ఎలాంటి వేతనాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకోలేదని, ప్రస్తుత ప్రభుత్వమైన వేతనాలు పెంచాల్సి ఉందని అన్నారు. అందుకు తగ్గట్లు అంగన్‌వాడీల కార్యాచరణ ఉండాలని కోరారు. ఆశా కార్యకర్తల సమస్యలపై తగిన విధంగా ప్రభుత్వం స్పందించేందుకు మన వంతు కృషి చేస్తామని అన్నారు. అనేక గ్రామాల్లో


సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి

స్మశాన వాటికల సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. గ్రామాల్లో మురుగు నీటి పారుదల లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రహదారుల అభివృద్ధి వంటి అనేక సమస్యలపై ప్రజా సంఘాలు భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించి తీర్మానించారు. గత ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడంతోనే ప్రజలు ఆ పార్టీని ఓడించారని గుర్తు చేశారు. ప్రస్తుత నూతన ప్రభుత్వం ఇచ్చిన హామీలను, రాష్ట్రంలో జరగాల్సిన అభివృద్ధిని ముందుకు కొనసాగిస్తేనే మనుగడ సాగుతుందని అన్నారు. లేదంటే గత ప్రభుత్వానికి పట్టిన దుస్థితి ఈ ప్రభుత్వానికి కూడా పట్టక తప్పదని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ కార్యాలయం వేదిక కావాలని రమాదేవి సూచించారు. ప్రజాసంఘాల నాయకులు ఐక్యతతో ఉండి పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్, ఎస్ఎఫ్ఐ నాయకులు పి మనోజ్, చేనేత నాయకులు బట్టు నాగమల్లేశ్వరరావు, శ్రీనివాసరావు, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు నిర్మల, అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు చీకటి దుర్గ, కౌలు రైతు సంఘం నాయకులు పి అహరోను, ట్రైరు బండ్ల యజమానుల యూనియన్ నాయకులు శంకర్రావు పాల్గొన్నారు.


మల్లికార్జున స్వామిని దర్శించుకున్న గొట్టిపాటి రవికుమార్

శ్రీశైలం మల్లిఖార్జునుడిని దర్శించుకున్న ఎంఎల్ఎ గొట్టిపాటి

ప్రజాశక్తి - అద్దంకి


శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వదించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు పాల్గొన్నారు.


బాలకృష్ణ జన్మదిన వేడుకల్లో ఎంఎల్ఎ నరేంద్ర వర్మ

ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - బాపట్ల

హిందూపురం ఎంఎల్ఎ, సినీనటులు నందమూరి బాలకృష్ణ 64వ పుట్టినరోజు సందర్భంగా స్థానిక రైలుపేట టిడిపి నాయకులు కుర్రా దనేంద్ర యూత్ ఆధ్వర్యంలో బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ వద్ద ఏర్పాటు చేసిన బాలకృష్ణ జన్మదిన వేడుకల్లో ఎంఎల్ఎ వేగేశన నరేంద్ర వర్మ పాల్గొన్నారు. కేక్ కట్ చేసి బాలకృష్ణ అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ నాయకులు గొలపల శ్రీనివాసరావు, టిడిపి మండల కన్వీనర్ ముక్కామల శివ, ధనేంద్ర యూత్, టిడిపి, జనసేన నాయకులు, బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న టిడిపి నాయకులు

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - రేపల్లె

టిడిపి ఆవిర్భావం నుండి అమూల్యమైన సేవలు అందించిన జంజనం దుర్గాప్రసాద్ మరణం టిడిపికి తీరని లోటని టిడిపి పేటేరు గ్రామ అధ్యక్షుడు గోలి రామ శేషగిరిరావు అన్నారు. టిడిపి నాయకులు రూ.10వేల నగదు, నిత్యవసర సరుకులు మృతుని కుటుంబానికి అందజేశారు. ప్రజలకు అంకిత భావంతో సేవలు అందించాడని అన్నారు. టిడిపి ఒక మంచి కార్యకర్తను కోల్పోయిదని అన్నారు. అతని బాధిత కుటుంబానికి తాము ఎల్లవేళలా అండగా ఉంటాడని అన్నారు. ఆపదలో ఉన్న కార్యకర్తలను టిడిపి ఆదుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో తుళ్లూరు శ్రీనివాసరావు, ఆరేపల్లి నాగరాజు, వెలుగులేటి నరసింహారావు, కనికిచర్ల కృష్ణ కిషోర్, రెబ్బా కోదండ రాము, డొక్కు శ్రీనివాసరావు, పుసులూరి కోటేశ్వరరావు, శాస్త్రి, దివి ధనుంజయరావు, శొంటి నరేంద్ర, దివి అనిల్ కుమార్, మురుగుడు మురళీకృష్ణ, శివ ఆకురాతి రామాంజనేయులు, ఆరేపల్లి వీరబాబు, మాచర్ల శ్రీనివాసరావు, భేతపూడి ల్లూధర్, నలుకుర్తి రాంబాబు పాల్గొన్నారు.

పైడిమర్రి చిత్రపటానికి నివాళి

ప్రజాశక్తి - బాపట్ల

'భారతదేశం నా మాతృభూమి. భారతీయులు అందరూ నా సహోదరులు" అనే జాతీయ ప్రతిజ్ఞను రచించిన పైడిమర్రి వెంకట సుబ్బారావు తెలుగు వారుకావడం తెలుగుజాతికి ఎంతో గర్వకారణమని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహవర్మ కొనియాడారు. పైడిమర్రి వెంకట సుబ్బారావు 108వ జయంతి సందర్భంగా సాహితీ భారతీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నరసింహ వర్మ మాట్లాడుతూ పైడిమర్రి ఆంగ్ల, తెలుగు, సంస్కృతం, ఉర్దూ తదితర భాషల్లో నిష్ణాతులని తెలిపారు. షేక్ అబ్దుల్ ఖాదర్ జీలాని మాట్లాడుతూ ప్రతిజ్ఞ ద్వారా ప్రతి పౌరునిలో విద్యార్థి దశ నుండే దేశభక్తి, సౌభ్రాతృత్వం, తల్లిదండ్రులు, గురువుల పట్ల ఆదరాభిమానాలు అలవడుతాయని అన్నారు. జంతువుల పట్ల దయా గుణం పెరుగుతుందని అన్నారు. ప్రజాకవి వైద్య విద్వాన్ డాక్టర్ శ్రీనివాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ పైడిమర్రి రచించిన ప్రతిజ్ఞ నాటి ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి, విద్యాశాఖ మంత్రి పివిజి రాజు, సాహితీవేత్త తెన్నేటి విశ్వనాథం కృషితో జాతీయ స్థాయి గుర్తింపు పొందిందని అన్నారు. మర్రి మాల్యాద్రిరావు మాట్లాడుతూ ప్రతిజ్ఞ దేశభాషలన్నిటిలోనూ అనువదింపబడి అనునిత్యం దేశవ్యాప్తంగా పఠిస్తున్న శాశ్వత సజీవ రచనని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆదం షఫీ, ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, పువ్వాడ వెంకటేశ్వర్లు, కొమ్మూరి సీతారామాంజనేయులు పాల్గొన్నారు.


పైడిమర్రి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నిర్వాహకులు

కేర్ స్కూల్ వేదికగా ప్రజాదర్బార్

ప్రజాశక్తి బాపట్ల

నియోజకవర్గంలో ఐదేళ్ళుగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు వినూత్న రీతిలో ప్రజాదర్బార్ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించారు. మండలంలోని మరుప్రోలువారిపాలెంలోని కేర్ స్కూల్ వేదికగా ప్రజాదర్బార్ నిర్వహిచనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యపై వినతులు స్వీకరించి త్వరితగతిన పరిష్కారం చేసేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలతోపాటు కేర్ సంస్థల అధినేత వేగేశన రాధాకృష్ణ రాజు, బాపట్ల రూరల్ టిడిపి అధ్యక్షులు ముక్కామల శివ, కావూరి శ్రీనివాసరెడ్డి, తాతా జయప్రకాష్ నారాయణ పాల్గొన్నారు.


ఎంఎల్ఎ నరేంధ్రవర్మరాజు

లస్కర్ శ్రీనివాసరావు మృతి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

నీటిపారుదల శాఖ వెల్లటూరు సెక్షన్ పరిధిలో లస్కర్‌గా పనిచేస్తున్న దున్న శ్రీనివాసరావు (58) గుండె పోటుతో సోమవారం మృతి చెందారు. ఆదివారం రాత్రి అస్వస్థకు గురి కావడంతో వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతి పట్ల నీటిపారుదల శాఖ రేపల్లె డివిజన్ పరిధిలోని అధికారులు, తోటి సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ మాజీ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జునకు అత్యంత సన్నిహితుడుగా ఉన్న దున్న శ్రీనివాసరావు మృతి పట్ల నాగార్జున దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.


దున్న శ్రీనివాసరావు (ఫైల్)

అభివృద్ధి, సంక్షేమం అమలు చేసి చూపిస్తాం

ప్రజాశక్తి - పంగులూరు

చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం చేసి చూపిస్తామని టిడిపి నాయకులు, మాజీ జెడ్‌పిటిసి కుక్కపల్లి ఏడుకొండలు అన్నారు. సినీ నటుడు, హిందూపురం ఎంఎల్ఎ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను టిడిపి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులు కేకును కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. సభకు టిడిపి మండల అధ్యక్షులు రావూరి రమేష్ అధ్యక్షత వహించారు. అద్దంకి నియోజకవర్గంలో గొట్టిపాటి రవికుమార్‌ను మరోసారి గెలిపిండం ద్వారా ఆయనను మంత్రిని చేసే అవకాశం ప్రజలు కల్పించారని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వంలో రవికుమార్ మంత్రి కాబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. మాజీ జెడ్పిటిసి కర్రీ వెంకటసుబ్బారావు, టిడిపి నాయకులు చిలుకూరి ప్రసాద్ నాయుడు, మాజీ సర్పంచ్ చింతల సహదేవుడు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మంగళూరు గ్రామ టిడిపి అధ్యక్షుడు బాచిన త్రివేణి బాబు, పంగులూరు నాయకులు చిలుకూరి ప్రసాద్ నాయుడు, నూజిల్లపల్లి నాయకుడు గొట్టిపాటి కాజాస్వామి, బైటమంజులూరు మాజీ సర్పంచ్ శివరాజు, బాచిన రత్నకుమార్, మాజీ సర్పంచ్ ఉన్నం రవి, బోరెడ్డి ఓబులురెడ్డి, జాగర్లమూడి సుబ్బారావు, అలవలపాడు సర్పంచ్ జకరయ్య, అల్లంనేని బ్రహ్మానంద స్వామి పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.


బాలకృష్ణ పుట్టినరోజు కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

కొల్లూరు : ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించటంతో పాటు వేమూరులో నక్క ఆనందబాబుకు భారీ మెజార్టీ లభించటం పట్ల టిడిపి కొల్లూరు మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు స్వీట్లు పంచుకున్నారు. మురళీకృష్ణను కొల్లూరు గౌడపాలెం టిడిపి యూత్ సత్కరించారు. తనపై నమ్మకంతో టిడిపికి ఓట్లు వేసి గెలిపించేందుకు సహకరించిన టిడిపి, జనసేన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

వేమూరు : తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కనగాల మధుసూధన ప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ కాలనీలో సోమవారం రాత్రి టిడిపి, జనసేన నాయకులు మధుసూదన్ ప్రసాద్‌ను శాలువాతో సత్కరించారు.

రోగులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - బాపట్ల

లోక్ సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో సమాజ్ వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ విజయానికి హర్షం వ్యక్తం చేస్తూ సమాజ్ వాది పార్టీ జిల్లా అధ్యక్షులు మేధా శ్రీనివాసరావు స్థానిక ఏరియా వైద్యశాల్లో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విలియం బూత్ కళాశాల ప్రిన్సిపల్ శ్యామ్ లివింగ్ స్టన్, కాంద్రు శరత్ కుమార్, మోర్ల చిన్న వెంకటేశ్వరరావు, మాజీ సైనిక నాయకులు తోట దుర్గారావు పాల్గొన్నారు.

తైక్వాండోతో బాలికలకు ఆత్మరక్షణ

- ఎస్ఐ కృష్ణబాజి
- ముగిసిన వేసవి శిక్షణా శిబిరం

ప్రజాశక్తి-కొండపి

బాలికల ఆత్మ రక్షణకు తైక్వాండో ఎంతో అవసరమని కొండపి ఎస్ఐ కృష్ణబాజి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ యం.వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పరిధిలోని కట్టావారిపాలెం గ్రామంలో స్థానిక స్వచ్ఛంద సంస్థ మన ఊరి వికాసం ఆధ్వర్యంలో నిర్వహించిన తైక్వాండో వేసవి శిక్షణ ముగింపు సభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం, విద్యార్థుల నైపుణ్యం పెంపుదలకు ఎన్ఆర్ఐలు ధర్మవరపు ప్రసాదు, బెజవాడ వెంకట్ చేస్తున్న కషిని వారు అభినందించారు. తైక్వాండో చీఫ్ ఇన్‌స్ట్రక్టర్, అంతర్జాతీయ ఐటిఎఫ్ మెంబరు ఉన్నం మారుతి ప్రసాదు మాట్లాడుతూ ఉత్సాహం కలిగిని గ్రామీణ యువతీ,. యువకులకు ఉచితంగా తైక్వాండో శిక్షణ ఇచ్చి రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి ఛాంపియన్లు తీర్చి దిద్దటమే తన లక్ష్యమని తెలిపారు. కట్టావారిపాలెం గ్రామంలో శిక్షణ పొందిన విద్యార్థులకు గతంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు, వెండి పతకాలు సాధించడం గర్వ కారణంగా ఉందన్నారు. వేసవి సెలవల్లో జిల్లాలో పది ప్రాంతాల్లో సుమారు రెండు వందల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మామిళ్ళపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కార్యకర్తలను అభినందించారు. అనంతరం తైక్వాండో శిక్షణ పొందిన విద్యార్థులు బ్లాక్ బెల్టులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తైక్వాండో విద్యను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో శిక్షకులు పవన్, బాలాజీ, లీలా మైత్రి,శ్రీనివాస్, గ్రామ పెద్దలు రావెళ్ళ చెంచయ్య, బొక్కిసం సుబ్బారావు, కట్టా రమణయ్య, వెంకటేశ్వర్లు, లాయర్ చెంచు రామయ్య,గుంటుపల్లి పద్మావతి,అద్దేపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



కరాటే ప్రదర్శిస్తున్న చిన్నారులు



సర్టిఫికెట్లు అందజేస్తున్న గ్రామ పెద్దలు

మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రణాళికలు

మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీని దశల వారీగా అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్, కౌన్సిల్ సభ్యులు,కో ఆప్షన్ సభ్యులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గఫార్ మాట్లాడుతూ దశల వారీగా మరియు ప్రణాళిక బద్ధంగా మున్సిపాలిటీని అభివద్ధి చేసుకోవాలన్నారు. అందుకు ప్రణాళికలు తయారు చేయాలని కార్యాలయ సిబ్బందికి సూచించారు.కౌన్సిల్ ఏర్పడిన తర్వాత కోవిడ్ కారణంగా మరి ఇతర కారణాల కారణంగా కొన్ని పనులు పూర్తి కాలేదన్నారు. వాటిని గుర్తించి త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రంగారావు,వైస్ చైర్‌పర్సన్ రాచపూడి మాణిక్యరావు, కౌన్సిలర్లు రామనబోయిన ప్రశాంతి శ్రీనివాస్,వేల్పుల వెంకటేశ్వర్లు, పెన్నా ఏడుకొండలు, నక్కా రామకష్ణ, ఎర్రబల్లి దేవరాజ్, పోతిరెడ్డి రాజా, జాస్మిన్ ఆజాద్, దాసరి మురళి, ఖాలక్ రిజ్వానా, దేవకి రాజీవ్, దేవకి రాజేష్, షేక్ ఖాసింసా, చింతం శ్రీనివాసులు, షేక్ ఖాజా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

ఎమ్మెల్యే స్వామికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-టంగుటూరు

కొండపి నియోజక వర్గంలో హ్యాట్రిక్ విజయం సాధించిన ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని టిడిపి తెలుగు యువత అధ్యక్షుడు అబ్బూరి అభిషేక్ ఆధ్వర్యంలో పలువురు టిడిపి నాయకులు సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే స్వామికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో సాయిరామ్ కౌశిక్, షేక్ షఫీ, పఠాన్ సిలార్, కళ్లగుంట అఖిల్, షేక్ మహబూబ్ బాషా, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

స్వామిని కలిసిన విఆర్ఎలు

గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు వివేకానంద ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామిని గ్రామ రెవెన్యూ సహాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సుందరరావు, నారాయణ, తేజ, మల్లెల కృష్ణ, రవి, సుజాత, హని, శ్రావణి పాల్గొన్నారు.

నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -మద్దిపాడు

స్థానిక టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు ఆధ్వర్యంలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జయంత్ బాబు మాట్లాడుతూ బాలకష్ణ సినీ రంగంలో రాణిస్తూనే ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేస్తూ ప్రజల మన్నలు పొందుతున్నారన్నారు. ఈ కార్యక్ర మంలో క్లస్టర్ ఇన్‌ఛార్జులు దేవభక్తుని ప్రసాద రావు, పాటిబండ్ల అజయ్ కుమార్, యూనిట్ ఇన్‌ఛార్జి మల్లిపెద్ది బాలకష్ణ , సుద్దపల్లి అనిల్, సుద్దపల్లి నరసింహ, భానుచందర్, మండవ గోవిందరాజులు, కోడూరి ప్రసాద్, మందపల్లి శ్రీనివాసరావు, మొనపాటి రామకష్ణ , రావి నరసింహారావు, రావి వం ్రప్రసాద్, స్వయంపు శ్రీనివాసరావు, పోకూరి శ్రీనివాసరావు, రామాంజనేయులు, రావి శేషయ్య, ఆర్ల శివరాం, తాతపూడి నాగరాజు, దాసరి అక్కయ్య , ఎద్దు రాంబాబు, గడ్డం రవి **సిఎస్.పురం :** స్థానిక బస్టాండ్ సెంటర్‌లో సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బి.వెంగయ్య, ఎన్‌సి. మాలకొండయ్య, మన్నెపల్లి శ్రీనివాసులు, సిఎస్.పురం సర్పంచి శ్రీరాం పద్మావతి, రామకష్ణంరాజు, వెంకటకొండయ్య, మాల్యాద్రి, లక్ష్మీ పాల్గొన్నారు.

దర్శి : స్థానిక టిడిపి కార్యాలయంలో హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణ 64 జన్మదిన వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, బాలకష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గుర్రం బాలకష్ణ, దానం సుబ్బారావు, సుబ్బు పాల్గొన్నారు. అనంతరం శిరిడీ సాయిబాబా వద్ధాశ్రమంలో వద్ధులకు అన్నదానం నిర్వహించారు.

సిఎస్ పురంరూరల్ : మండల పరిధిలోని కంభంపాడు గ్రామంలో హిందూపురం మ్మెల్యే నందమూరి బాలకష్ణ జన్మదిన వేడుకలను సోమవారం నిర్వహించారు. కోవిలంపాడు గ్రామ టిడిపి అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, ఒంగోలు పార్లమెంటు తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్ బాషా ఆధ్వర్యంలో ముస్లిం మహిళలు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖలీల్, రావుల సూరి, నాయబ్ రసూల్, ఖాదర్ బాషా, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కోవిలంపాడులో కేక్ కట్ చేస్తున్న మహిళలు



మద్దిపాడులో కేక్ కట్ చేస్తున్న నాయకులు

కోరం లేక మండల సమావేశం వాయిదా

ప్రజాశక్తి-శింగరాయకొండ

కోరం లేకపోవడంతో శింగరాయకొండ మండల సర్వసభ్య సమావేశం ఆగిపోయింది. సోమవారం ఉదయం 11 గంటలకు ఎంపిపి కట్టా శోభారాణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు అన్ని శాఖల అధికారులకు ప్రజాప్రతినిధులకు సమాచారం అందించారు. అయితే మధ్యాహ్నం 12:30 గంటల వరకూ ఎంపిటిసిలు సమావేశానికి రాలేదు. దీంతో అధికారులు ఎంపిటిసిలకు ఫోన్ చేసి పిలిపించగా జబ్బుచేసిందని అలాగే కూడా తమకు ఆరోగ్యం బాగాలేదని. సమావేశానికి డుమ్మా కొట్టారు. శింగరాయకొండలో 19 మంది ఎంపిటిసిలు ఉన్నారు. వారంతా వైసిపి మద్దతుదారులు. ఎంపిపి కట్టా శోభారాణి, జడ్‌పిటిసి యన్నాబత్తిన అరుణ కూడా వైసిపి మద్దతుదారులు. సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ఘోరంగా ఓడిపోవడంతో ఎంపిటిసిలు సమావేశానికి వచ్చేందుకు ముందుకు రాలేదని తెలిసింది. ఎంపిపి కట్టా శోభారాణి, జడ్‌పిటిసి, జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ యన్నబత్తిన అరుణ, వైస్ ఎంపిపి షేక్ షకీలా. , కో ఆప్షన్ మెంబర్ షేక్ సర్దార్, బింగినపల్లి సర్పంచి జెట్టి విజయలక్ష్మి, పాకల సర్పంచి సైకం చంద్రశేఖర్, శానంపూడి ఎంపిటిసి ఆదిపోగు మమత మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. ఎంపిటిసిలు హాజరు కాకపోవడంతో కోరం లేనందున సమావేశానికి మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు ఎంపిడిఒ నగేష్ కుమారి ప్రకటించారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ రాజీనామా

ప్రజాశక్తి-శింగరాయకొండ

కొండపి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోగినేని శారద సోమవారం తన పదవికి రాజీనామా చేశారు.వైసిపికి చెందిన గోగినేని శారద గతేడాది చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ఓటమి చెందటంతో శారద తమ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.



మాట్లాడుతున్న పి. కల్పన

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- నాగులుప్పలపాడు

మధ్యాహ్నభోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన పథకం యూనియన్ జిల్లా కార్యదర్శి పి.కల్పన డిమాండ్ చేశారు. నాగులుప్పలపాడు మధ్యాహ్న భోజన పథకం కార్మికుల మండల సమావేశం సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ పెరిగిన ధరల కనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలన్నారు. జీతం పెంచి యూనిఫాం, గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు. వంటచేసేందుకు గ్యాస్ ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు హనుమంతరావు, వెంకటేశ్వరమ్మ ,మాధవి ,జి. బసవపున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-కొండపి

కొండపి పొగాకు వేలం కేంద్రానికి నేతివారిపాలెం, రామచంద్రాపురం గ్రామాలకు చెందిన రైతులు 1,222 పొగాకు బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 1,141 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల 81 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.330, అత్యల్ప ధర రూ.205, సరాసరి ధర రూ.283.01 పలికినట్లు వేలం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు.

త్రిపురాంతకం ఎంపిపి సుబ్బారెడ్డి రాజీనామా

ప్రజాశక్తి-త్రిపురాంతకం


రాజీనామా పత్రాన్ని అందజేస్తున్న కోట్ల సుబ్బారెడ్డి

త్రిపురాంతకం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కోట్ల సుబ్బారెడ్డి సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. గతంలో రెండున్నర సంవత్సరాల పదవీ కాలం ఒప్పందం మేరకు రాజీనామా చేసినట్లు సమాచారం. మిగిలిన రెండున్నర సంవత్సరాల కాలంలో ఎంపిపిగా మండలానికి చెందిన ఆళ్ల ఆంజనేయరెడ్డి వ్యవహరిస్తారు. కాగా కోట్ల సుబ్బారెడ్డి తన రాజీనామా పత్రాన్ని ఒంగోలులోని జడ్పి సీఈవో కార్యాలయంలో సీఈవోకు అందజేశారు. ఈ సమయంలో ఆయన వెంట ఆళ్ల ఆంజనేయరెడ్డి ఉన్నారు.


ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న తహశీల్దారు మీరావలి

ఎమ్మెల్యే బీఎన్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

సంతనూతలపాడు నూతన శాసనసభ్యులుగా ఎన్నికైన బిఎన్ విజయ్‌కుమార్‌ను ఒంగోలులోని ఆయన నివాసంలో సంతనూతలపాడు తహశీల్దారు ఎస్‌కే మీరావలి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాసనసభ్యులు విజయ్‌కుమార్‌కు తహశీల్దారు మీరావలి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు షాజహాన్, జూనియర్ అసిస్టెంట్ ఉపేంద్ర పాల్గొన్నారు. వీరి వెంట మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు పాల్గొన్నారు.


తమ లక్ష్యం నెరవేరిందని తెలుపుతున్న టిడిపి నాయకులు

నెరవేరిన టిడిపి నాయకుల ఆకాంక్ష

ప్రజాశక్తి-పొదిలి

ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, మార్కాపురం ఎమ్మెల్యేగా కందుల నారాయణరెడ్డి అఖండ మెజార్టీతో గెలిచి ఈ నెల 12న ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా స్థానిక టిడిపి నాయకులు స్థానిక శ్రీ పార్వతి సమేత నిర్మా మహేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం మొక్కుబడులు తీర్చుకున్నారు. తెలుగు మహిళా నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి శివాలయంలో కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో శివాలయం కమిటీ మాజీ చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, టిడిపి నాయకులు తానికొండ వెంకట్రావు, సురేష్, ఒగ్గు వెంకటరామయ్య, సాదు చంద్రశేఖర్, మేడ నరసింహారావు, సోమిశెట్టి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రసాదాలు అందజేశారు.

పొగాకు
కిలో అత్యధిక ధర రూ.330

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పేర్నమిట్ట పరిధిలోనున్న ఒంగోలు 1వ పొగాకు వేలం కేంద్రానికి సోమవారం చిలంకూరు గ్రామ రైతులు 1430 బేళ్లను అమ్మకానికి తీసుకొచ్చారు. వాటిలో 1342 బేళ్ల కొనుగోళ్ల జరిగాయి. వివిధ కారణాలతో 88 బేళ్లను తిరస్కరించారు. కిలో అత్యధిక ధర రూ.330 పలుకగా అత్యల్ప ధర రూ.205 పలికింది. సరాసరి కిలో ధర రూ.311.52 పలికింది. వేలంలో 30 కంపెనీలు పాల్గొన్నాయి. వేలాన్ని వేలం కేంద్రం నిర్వహణాధికారి ఎం రవికాంత్ నిర్వహించారు.

ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో దుర్గంధం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం


యర్రగొండపాలెం ఆర్టీసీ బస్టాండ్

యర్రగొండపాలెంలోని ఆర్టీసీ బస్టాండ్ దుర్గంధ భరితంగా మారింది. ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతు న్నారు. బస్టాండ్ ప్రాంగణమంతా చెత్తా చెదారం, వ్యర్థాలతో నిండి రోగాలకు నిలయంగా తయారైంది. ఆర్టీసీ బస్టాండ్‌లోకి బస్సులు వెళ్లేందుకు మాత్రమే సింగిల్ సిమెంట్ రోడ్డు వేశారు. మిగతా ప్రాంగణాన్ని పట్టించుకోకపోవడంతో బస్సుల రాకపోకలతో బస్టాండ్ ప్రాంగణమంతా గుంతలమయంగా మారింది. వర్షం కురవగానే వర్షపు నీరంతా గుంతల్లో చేరి దోమలకు ఆవాసాలుగా తయారవుతున్నాయి. పాదచారులు వెళ్లడానికి వీలులేకుండా ఇబ్బందిగా మారుతోంది. బస్టాండ్ ఎదుట తోపుడు బండ్లు, టిఫిన్ సెంటర్లు, చిరుతిండ్ల వ్యాపారులు ఉదయం నుంచి రాత్రి దాకా వ్యాపారాలు చేసుకుంటున్నారు. రాత్రులందు వ్యర్థాలు, పనికి రాని చెత్తా చెదారం అంతా అక్కడే పడేసి వెళ్తున్నారు. అదంతా బస్టాండ్ ప్రాంగణంలోకి వస్తోంది. ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యంగా మారుతోంది. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి ప్రాంగణంలోని గుంతలను పూడ్చి సౌకర్యాలు కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు. లేకుంటే ప్రయాణికులు బస్టాండ్‌కు వెళ్లకుండా రోడ్ల మలుపుల్లోనే నిలబడి బస్సులు ఎక్కి ప్రయాణం చేయాల్సి వస్తోందని పేర్కొంటున్నారు.


బస్టాండ్ ఆవరణలో నిలిచిన నీరు

రేపు రక్తదాన శిబిరం

ప్రజాశక్తి- యర్రగొండపాలెం


డాక్టర్ యాదిద్య

యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఈ నెల 12వ తేదీన రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యాదిద్య తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో అన్ని రకాల వైద్య చికిత్సలు అందుబాటులో ఉన్నాయ న్నారు. ఆపరేషన్లు కూడా జరుగుతున్నట్లు చెప్పారు. చాలామంది రోగులకు అత్యవసరం గా రక్తం అవసరమవుతుందని తెలిపారు. అయితే ఏరియా వైద్యశాలలో రక్తం నిల్వ లేనందున ఒక్కో సందర్భంలో రోగులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. యర్రగొండపాలెం పట్టణంలోని యువకులు, ఉత్సాహవంతులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయాలని సూచించారు. రక్తదానం వలన ఆపద సమయంలో ఒకరి ప్రాణాలను కాపాడవచ్చని చెప్పారు.

టిడిపి సీనియర్ నాయకులకు సన్మానం

ప్రజాశక్తి-కంభం రూరల్


టిడిపి సీనియర్ నాయకులను సన్మానిస్తున్న దృశ్యం

గిద్దలూరు నియోజక వర్గంలో ముత్తుముల అశోక్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా సోమవారం కంభం మండల టీడీపీ అధ్యక్షులు తోట శ్రీను, ఒంగోలు పార్లమెంట్ నాయకులు కేతం శ్రీను, కొత్తపల్లి శ్రీను, ఒంగోలు పార్లమెంట్ మైనారిటీ నాయకులు ఎన్టీఆర్ గౌస్, సీనియర్ నాయకులు సయ్యద్ నూరుల్లా ఖాద్రీ, టీడీపీ పట్టణ అధ్యక్షులు మాధవమూర్తిలను అర్బన్ కాలనీకి చెందిన జేడీ బాబు, మెడిగ శ్రీను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మహబూబ్‌బాషా, బషీర్, కాకర్ల పిచ్చయ్య, హుస్సేన్, ముజీబ్, మున్నా, మాజ్, ఇస్మాయిల్, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.



పేరు మారుస్తున్న కార్యకర్తలు

పంచాయతీ కాంప్లెక్స్‌కు
వేగినాటి కోటయ్య పేరు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలో గత టిడిపి ప్రభుత్వ హయాంలో పంచాయతీ కార్యాలయం ఎదురుగా కాంప్లెక్స్‌ను నిర్మించారు. ఆ కాంప్లెక్స్‌పై అప్పట్లో యర్రగొండపాలెం అభివృద్ధికి పాటు పడిన మాజీ సమితి ప్రెసిడెంట్ దివంగత వేగినాటి కోటయ్య పేరును రాయించి ఆ భవన సముదాయానికి వేగినాటి కోటయ్య భవన సముదాయం అని నామకరణం చేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వెంటనే పంచాయతీ కాంప్లెక్స్‌పై రాసిన వేగినాటి కోటయ్య పేరును తొలగించి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వాణిజ్య సముదాయంగా నామకరణం చేసి పేరు రాయించారు. దీనిపై అప్పట్లో టిడిపి నాయకులు వేగినాటి కోటయ్య పేరు మార్చడంపై ధర్నాలు చేశారు. అయినా వైసీపీ నేతలు పట్టించుకోలేదు. కాగా గత ఏడాది యర్రగొండపాలెం వచ్చిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు యర్రగొండపాలెం పట్టణంలోని ఎన్టీఆర్ కూడలిలో చైతన్య రథంపై ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ పంచాయతీ కాంప్లెక్స్‌కు ఈ ప్రాంత అభివృద్ధికి పాటు పడిన నాయకుడి పేరు పెడితే తీసేస్తారా.. ఇది మంచి పద్ధతి కాదు.. అని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వేగినాటి కోటయ్య పేరు తిరిగి పెట్టే బాధ్యత తీసుకుంటామని అన్నారు. దీంతో అప్పటి చంద్రబాబు మాటలను గుర్తు చేసుకుంటూ టిడిపి భారీ మెజార్టీతో గెలుపొందడంతో టిడిపి కార్యకర్తలు పంచాయతీ కాంప్లెక్స్‌పై ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేరును తొలగించారు. వేగినాటి కోటయ్య పేరును రాయించారు. చంద్రబాబు చెప్పిన మాటలను కార్యకర్తలు నిజం చేశారు.


యర్రగొండపాలెంలో కేక్ కట్ చేస్తున్న గూడూరి ఎరిక్షన్‌బాబు

బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 64వ పుట్టినరోజు వేడుకలు యర్రగొండపాలెంలోని టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ సినీ, సేవా రంగాల్లోనే కాకుండా రాజకీయంగా పరిణితి చెందిన నేతగా ఎదిగారని అన్నారు. హిందూపురం నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, కామేపల్లి వెంకటేశ్వర్లు, కంచర్ల సత్యనారాయణ గౌడ్, కొత్తమాసు సుబ్రమణ్యం, కొత్తమాసు కృష్ణయ్య, మల్లికార్జున చారి, మెడబలిమి అచ్యుతరావు, గురిజేపల్లి జిలాని, తోటా మహేష్ నాయుడు, కె భాస్కర్, వెంకట్రావు గౌడ్, మస్తాన్‌వలి, షేక్ వలి, సుభాని తదితరులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు: హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు స్థానిక టీడీపీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు బొడ్డు శంకర్, బాపట్ల పార్లమెంట్ టీఎన్‌టీయుసి ఆర్గనైజింగ్ సెక్రటరీ పావులూరి నారాయణస్వామి చౌదరి, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు నార్నె మాధవీలత, బాపట్ల పార్లమెంట్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ రావులపల్లి సురేష్‌బాబు, ఉపాధ్యక్షులు చెరుకూరి వెంకటసుబ్బయ్య, నాయకులు సాధినేని శ్రీరామమూర్తి, చెరుకూరి శ్రీనివాసరావు, చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, పాలపర్తి శ్రీనివాసరావు, అట్లూరి భిక్షాలు, చెరుకూరి బోస్, మొనపాటి బ్రహ్మయ్య, వేమా అంకంశెట్టి, మట్టా పోలిశెట్టి, షేక్ సుభాని, గుంటూరు రంగనాయకులు, మద్దిరాల సుబ్బారావు, పొన్నం ఇంద్రబాబు, మందాడి శ్రీనివాసరావు, బియ్యపు రామదాస్, బొడ్డపాటి వీరయ్య, ముద్రగడ రాఘవ తదితరులు పాల్గొన్నారు.

కంభం రూరల్: హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 64వ పుట్టిన రోజు వేడుకలు ఎన్టీఆర్ ఫ్యాన్స్ కంభం మండల అధ్యక్షులు జూనియర్ గౌస్ ఆధ్వర్యంలో కంభం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ గిద్దలూరు నియోజకవర్గం అధ్యక్షులు నూరుల్లా ఖాద్రీ, సోమయ్య, కేతం శ్రీనివాసులు, సయ్యద్ గౌస్, తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు దాదా తదితరులు పాల్గొన్నారు.



సంతనూతలపాడులో బాలయ్య జన్మదిన వేడుకలు, కంభంలో కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి

మంగళవారం 11 జూన్ 2024

'బాలినేని' భవిష్యత్‌పై మళ్లీ ఊహాగానాలు.!

(మొదటిపేజీ తరువాయి)

పడుతున్నారు. పట్టణంలో భూకుంభకోణాలపై ఇప్పటికే టిడిపి నేతలు దృష్టి సారించారు. ఎమ్మెల్యే దామచర్ల కూడా ఈ వ్యవహారాలపై కఠినంగానే పోవాలనే ఆలోచనలో ఉన్నారు. ముఖ్యంగా నగర మేయర్ గంగాడ సుజాత తెలుగుదేశంలోకి వెళతారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎన్నికల సమయంలో కొందరు కార్పొరేటర్లు పార్టీ వీడి టిడిపిలో చేరారు. కొందరు అదే బాటలో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. ఆదివారం నాడు మేయర్, కార్పొరేటర్లు భేటీ అయ్యారు. ఓటమి తర్వాత పరిణామాలపై చర్చించారు. ప్రభుత్వం లేనందున భవిష్యత్‌లో ఏం చేయాలనే దానిపైనే తర్జనభర్జన పడుతున్నారు. అధికారంలో ఉన్నందున ఒంగోలు ఎమ్మెల్యే దామచర్లను కలుస్తామని మేయర్ సుజాత ప్రకటించారు. నగరంలో జరుగుతున్న పరిస్థితులు, పరిణామాలపై ఆయన్ను కలిసి చర్చిస్తామని ప్రకటించారు. అయితే మేయర్ టిడిపిలోకి వెళ్లే ఆలోచనలో ఉన్నట్లు కొందరు కార్పొరేటర్లు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉండగా కొందరు కార్పొరేటర్లు బాలినేనికి ఫోన్ చేసి ప్రస్తుత పరిస్థితులపై మాట్లాడారు. రకరకాలు ప్రచారాలు సాగుతున్నాయని, ఏదో ఒక స్పష్టత ఇవ్వాల్సి ఉందని చెప్పారు. లేకుంటే పార్టీ శ్రేణుల్లో మరింత ఆందోళన పెరిగే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. దీంతో బాలినేని ఒంగోలుకు వస్తానని చెప్పారు. మీరు వచ్చినా పర్వాలేదని కూడా అన్నారు. రేపోమాపో బాలినేనితో కార్పొరేటర్లు భేటీ కానున్నారు. ఈ భేటీలో భవిష్యత్‌పై ఏదో ఒక స్పష్టత ఇవ్వనున్నారు. ఏదేమైనా ఓటమి తర్వాత వైసిపి ముఖ్య నేతలందరూ తమ రాజకీయ భవిష్యత్‌పై తీవ్ర అంతర్మథనంలో పడ్డారు.

ప్రజల మన్ననలు పొందకుంటే.. ఓటమి తప్పదు..

(మొదటిపేజీ తరువాయి)

విశేష కృషి చేశారని చెప్పారు. ఈ ప్రాంతంలో పార్టీ అభివృద్ధికి తన వంతు సహకారం అందించిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. గతంలో పనిచేసిన పాలకవర్గాలు ప్రజా సమస్యలను విస్మరించడం వల్ల నేడు డిపాజిట్లు కూడా దక్కని పరిస్థితి నెలకొందన్నారు. గెలుపొందిన పార్టీలు ప్రజా సమస్యలపై దృష్టి సారించి రాష్ట్ర అభివద్ధికి కషి చేయాలని సూచించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఉమామహేశ్వరరావు, ధనలక్ష్మి మాట్లాడుతూ లాజరును ఆదర్శంగా తీసుకొని ఈ ప్రాంతంలో సిపిఎం బలోపేతానికి కషి చేయాలన్నారు. ఒకప్పుడు అక్కివారిపాలెం గ్రామం సిపిఎంకి అన్ని విధాల అండగా ఉండేదన్నారు. అదేవిధంగా ముందుముందు కొనసాగే విధంగా యువకులు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని కోరారు. ప్రభుత్వ మద్యాన్ని ఏరులై పారించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలు అనారోగ్యానికి గురై అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తొలుత స్థూపం వరకు ర్యాలీగా వెళ్లి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి కష్ణమోహన్, సిహెచ్ మణిలాల్, బి ఆగస్టిన్, మొరుగుడు సత్యనారాయణ, సిఐటియు కార్యదర్శి జి సుధాకర్, ముత్యాలరావు, దీపాల సత్యనారాయణ పి మనోజ్, బి నాగమల్లేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మురుగు కాల్వల మరమ్మతులు ఎప్పుడో.?

(మొదటిపేజీ తరువాయి)

వచ్చే మురుగునీరు జిల్లా పరిధిలో ఉన్న నల్లమడ, రొంపేరు, వేటపాలెం, ఈపురుపాలెం స్ట్రయిట్‌కట్‌లు, పేర్లి, తుంగభద్ర, కొల్లిమర్ల లాంటి పెద్ద డ్రయిన్లతో పాటు పలు చిన్నపాటి డ్రయిన్ల ద్వారా సముద్రంలో కలవాల్సి ఉంది. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ డ్రయిన్లకు సకాలంలో మరమ్మతులు చేయించిన పరిస్థితి లేదు. మరమ్మతుల పనులు వేసవిలో చేపట్టి సకాలంలో పూర్తి చేస్తే రైతులకు మేలు జరుగుతుంది. కానీ ప్రతి ఏటా వేసవిలో కాకుండా వర్షాలు కురిసి పంటల సాగు చేపట్టిన తరువాత కాలువలకు అరకొరగా మరమ్మతు పనులు చేయడం వరదల నాటికి పంటపొలాలు మునిగిపోవడం పరిపాటి అయ్యింది. రైతులు ఎంతగా మొర పెట్టుకుంటున్నా ఫలితం లేకపోతోంది. మురుగునీటి కాలువలు, వాగుల్లో విపరీతంగా గుర్రపుడెక్క, జమ్ము పెరిగి ఉంటుంది. పూడికలు తీసిన పరిస్థితి లేదు. ఈ కారణంగా వరదనీటి ప్రవాహం సాఫీగా దిగువకు వచ్చే పరిస్థితి ఉండటం లేదు. దీంతో భారీ వర్షాలు కురిస్తే వాగులు, మురుగునీటి కాలువలు పొంగి పంట పొలాలు మునిగిపోయే పరిస్థితి కొనసాగుతుంది. వరదల కారణంగా పంట పొలాలు ముంపునకు గురికాకుండా ఉండాలంటే ఇందుకు కనీసంగా రూ.7 కోట్ల నిధులు అయినా అవసరం ఉంది. జిల్లా మురుగునీటి పారుదల శాఖ అధికారులు 2024- 25 సంవత్సరానికి సంబంధించి తక్షణ మరమ్మత్తుల కోసం 44 పనులు చేపట్టేందుకు రూ.4.41 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వ ఆమోదం కోసం పంపారు. కానీ నేటికి కూడా అనుమతులు రాలేదు. 2022-23 సంవత్సరానికి సంబంధించి 26 పనులు చేపట్టగా వాటికి సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. అంతకుముందు చేసిన పనుల తాలూకు బిల్లులు సకాలంలో వచ్చింది లేదు. బిల్లులు ఏవైనా వచ్చినా అవీ అరకొరగానే వచ్చాయి. 2023-24కు సంబంధించి 44 పనులను చేపట్టడం జరిగింది. ఈ పనులకు సంబంధించి రూ.3 కోట్లకు పైగా బిల్లుల చెల్లింపులు జరగలేదు. మొత్తంగా మరమ్మతు పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు రూ.4 కోట్లకు పైగా బిల్లులు రావలసి ఉంది. ఇలాంటి కారణాలతో డ్రయిన్లకు మరమ్మత్తుల అంశం ప్రశ్నార్ధకంగా మారింది. జిల్లాలో ఉన్న పెద్ద, చిన్న డ్రయిన్లకు మరమ్మతులు చేయకపోతే రైతులు పంటలను నష్టపోయే ప్రమాదం ఉంది. తక్షణమే ప్రజా ప్రతినిధులు గత బకాయిలతో పాటు ఈ సీజన్ తక్షణమే పనులు చేపట్టేందుకు నిధులు విడుదల చేయాల్సి ఉంది.

'దుగ్గిరాల' పోరాటం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - బాపట్ల

స్వాతంత్ర్య సమర యోధులు, ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాల కృష్ణయ్య పోరాటం, ఉద్యమం స్ఫూర్తిదాయక మని తహశీల్దారు ఎం శ్రావణ్ కుమార్ అన్నారు. బాపట్ల తాహశీల్దారు కార్యాలయంలో దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పనిచేయడం ఎంతో స్ఫూర్తిదాయకమని చెప్పారు. గోపాలకృష్ణయ్య 96వ వర్ధంతి సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో దుగ్గిరాల విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. స్వాతం త్రోద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి, ఆంధ్ర గాంధీగా ఖ్యాతి కెక్కిన గోపాలకృష్ణయ్య దేశంలోనే మొట్ట మొదటి సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ప్రారంభించారని అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కార్యదర్శిగా ఎంపికైన తొలి ఆంధ్రుడు దుగ్గిరాల అన్నారు. రామ దండును ప్రారంభించి ప్రజలను


దుగ్గిరాలకు నివాళి అర్పిస్తున్న తహసిల్దారు, సిబ్బంది

జాగృతం చేసి చీరాల - పేరాల ఉద్యమంలో ప్రజలను 11నెలల పాటు ఏకతాటిపై నడిపించిన ఆయన త్యాగం నిరుపమాన మైనదని అన్నారు. బాపట్లతో ఆయనకున్న అనుబం ధాన్ని వక్తలు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి పిసి సాయిబాబు, డిప్యూటీ తహశీల్దారు కె శ్రీదేవి, చిల్లా సత్యనారాయణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి విజయోత్సవ ర్యాలీ


టిడిపి నాయకులు వీరవల్లి శివరామకృష్ణ

ప్రజాశక్తి - రేపల్లె

మండలంలోని నల్లూరిపాలెం గ్రామంలో టీడీపీ విజయోత్సవ ర్యాలీ సోమవారం నిర్వహించారు. ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ మూడోసారి హెట్రిక్ సాధించడంతో గ్రామంలో పెద్ద ఎత్తున టపాసులు కాల్చి సంబరాలు చేసుకొన్నారు. డప్పు వాయిద్యాలు, డీజే డ్యాన్సులు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని పరిటాల రవి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిం చారు. టిడిపి నాయకులు, నల్లూరిపాలెం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వీరవల్లి శివరామకృష్ణ మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో అరాచకాలు, అణచివేతలు తప్ప అభివృద్ధి లేదన్నారు. ఎన్‌డిఎ విజయం నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందని ప్రకటించారు. ఎట్టకేలకు రాష్ట్రం మళ్ళీ భావితరాల అభ్యున్నతికి బాటలు వేస్తూ, ప్రజాహితమైన సంక్షేమాన్ని అందిస్తూ ప్రతి ఒక్కరిని కలుపుకు పోయే నైపుణ్యం, పరిపాలనా దక్షిత ఉన్న నాయకుడు చంద్రబాబు చేతుల్లోకి రావటం శుభసూచకం అన్నారు. సంక్షేమంతో కూడిన అభివృద్ధి ప్రధాన అజెండాగా టిడిపి, జనసేన, బిజెపి కూటమి ముందుకు సాగనున్నట్లు తెలిపారు. అనంతరం నందమూరి నటసింహం, హిందూపురం ఎంఎల్ఎ బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగు యువత కార్యకర్తలు టపాసులు కాలుస్తూ జై బాలయ్య నినాదాలతో సందడి చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. బాలకృష్ణ సినీ, రాజకీయ రంగాల్లోనే కాకుండా సామాజిక సేవలు చేస్తూ విశేష ఆదరణ పొందుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేదరమెట్ల : ఇటీవల జరిగిన ఎన్నికల్లో వివిధ గ్రామాల్లో టిడిపికి వచ్చిన మెజారిటీల్లో పమిడిపాడు గ్రామంలో అత్యధికంగా 1200 ఓట్ల మెజార్టీ లభించిన సందర్భంగా గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు జాగర్లమూడి జయకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి రవికుమార్‌కు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో అత్యధికంగా మహిళలు పాల్గొన్నారు.



పమిడిపాడు టిడిపి ర్యాలీలో పాల్గొన్న మహిళలు

ప్రభావం చూపలేని వైవి సోదరులు

మేదరమెట్లలో టిడిపికి 853ఓట్ల మెజారిటీ

ప్రజాశక్తి - మేదరమెట్ల

రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో వైసిపి ఘోర పరాజయం పాలైంది. నియోజకవర్గంలోని మేదరమెట్ల లో వైవి సోదరుల ప్రభావం కనిపించలేదు. కూటమి జోరుకు ఎదురు లేకుండా పోయింది. కొరిసపాడు మండలంలో టిడిపి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు 5413 ఓట్లు మెజారిటీ రావడం ఒక ఎత్తయితే మేదరమెట్ల గ్రామంలో 853 ఓట్లు మెజారిటీ సాధించటం రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. వైవి సుబ్బారెడ్డి, వైవి భద్రారెడ్డి సొంత గ్రామమైన మేదరమెట్లలో వారి ప్రభావం పెద్దగా పనిచేయలేదనే చర్చ జరుగుతుంది. మంచినీటి కుళాయిలను వేయించడం, వైఎస్ఆర్ డిజిటల్ లైబ్రరీ నిర్మించడం, సెంటర్లో రోడ్ల విస్తరణ, ప్రత్యేకమైన వీధి దీపాలు, సచివాలయ నిర్మాణం, ఆర్‌బికె నిర్మాణం వంటి పనులను చేపట్టినప్పటికీ ఓటర్లను అవేవి ప్రభావితం చేయలేకపోయాయి. దీనికి తోడు ఓట్లు వేయించుకోవటంలో వైసిపి ఘోరంగా విఫలమైనట్లు చర్చ జరుగుతుంది. వైసిపిలో క్రియాశీలకంగా ఉత్తరాంధ్ర జిల్లాల బాధ్యునిగా ఉన్న వైసిపి సుబ్బారెడ్డి సొంత గ్రామంలో కూడా వైసిపి పట్టు సాధించలేక పోవడం ప్రజల్లో ఏ స్థాయిలో వ్యతిరేకత ఉందనేది రాజకీయ వర్గాల్లో చర్చకు వస్తుంది. 1983లో టిడిపికి మేదరమెట్లలో తొలిసారి ఇంత మెజార్టీ వచ్చింది. మళ్లీ ఈ ఎన్నికల్లో అంత మెజార్టీ వచ్చిందంటే వైసిపి నాయకుల పనితీరు, ఓటర్లు సైలెంట్‌గా తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో విజయం సాధించినట్లుగా కనిపిస్తుంది. తాము మేదరమెట్లను, కొరిశపాడు మండలాన్ని ఇంత అభివృద్ధి పథంలో నడిపించామని చెప్పుకుంటున్న వైవి సోదరులు ఇప్పుడు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.



ర్యాలి నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ఏల్చూరులో బడిబాట ర్యాలీ

ప్రజాశక్తి - సంతమాగులూరు

ఆరు నెలల నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్‌వాడి సెంటర్స్‌లో చేర్పించాలని సిడిపిఒ డి సుధ పిల్లల తల్లులను కోరారు. మండలంలోని ఏల్చూరు గ్రామంలో బడిబాట ర్యాలీ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వా డి సెంటర్స్ నందు మెను ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. మండలంలో మూడు సెక్టార్లలోని అంగన్‌వాడి సెంటర్స్ నందు 2397మంది పిల్లలు ఉన్నారని అన్నారు. 628 మంది గర్భిణీ, బాలింతలకు అంగన్‌వాడీ సెంటర్స్ ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్ వైజర్ ప్రమీల, అంగన్‌వాడి టీచర్ మస్తాన్ బి, ఇతర అంగన్‌వాడి టీచర్లు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.


కాలినడకన శింగరకొండ వెలుతున్న టిడిపి కార్యకర్తలు

టిడిపి ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని చినకొత్తపల్లి గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా గ్రామం నుండి సింగరకొండకు పాదయాత్రగా వెళ్లి ప్రసన్నాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. పొంగళ్ళు పెట్టి మొక్కు తీర్చుకున్నారు. గ్రామంలో అన్నదానం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు చాగంటి గణపతి, క్లస్టర్ ఇంచార్జి మానం మురళీమోహనదాస్, నాయకులు యడవల్లి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ మానం సరిత, టిడిపి, జనసేన వీర మహిళలు పాల్గొన్నారు.


విజయోత్సవ వేడుకల్లో నరేంద్రవర్మ

రైలుపేటలో టిడిపి వేడుకలు

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపి విజయోత్సవం, హిందూపురం ఎంఎల్ఎ నందమూరి బాలకృష్ణ జన్మదినోత్సవ వేడుకలను స్థానిక రైలుపేట పార్కు వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ నరేంద్ర వర్మ మాట్లాడుతూ పట్టణంలో తన విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలపుతున్నట్లు చెప్పారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు శక్తివంచన లేకుండా తనవంతు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గొలపల శ్రీనివాసరావు, యువజన నాయకులు కుర్రా ధనేంద్ర, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అచ్చెన్నాయుడును కలిసిన నూకసాని

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడుని ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షులు నూకసాని బాలాజి మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడ అచ్చెన్నాయుడు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన నూకసాని పుష్పగుచ్ఛమిచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష మేరకు కొత్త ప్రభుత్వం పనిచేస్తుందని, జగన్మోహన్ రెడ్డి బుల్డోజర్‌తో ప్రజావేదికను కూల్చడంతో పరిపాలన మొదలుపెట్టారన్నారు. నవ్యాంధ్ర నిర్మాత నారా చంద్రబాబునాయుడు అవే బుల్ డోజర్లతో అమరావతిలో అభివద్ధి పనులు మొదలుపెట్టారన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివద్ధి నిర్మాణమే ప్రస్తుతం పార్టీ ముందున్న లక్ష్యమని అచ్చెన్నాయుడు తెలియజేశారు. ప్రకాశం జిల్లాలో టిడిపి గెలుపు కోసం నూకసాని బాలాజి చేసిన కృషిని అచ్చెన్నాయుడు అభినందించారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో పాలుట్ల విద్యార్థి సత్తా


అనిల్‌నాయక్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో యర్రగొండపాలెం మండలంలోని దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో పాలుట్ల గిరిజన గూడేనికి చెందిన కె.అనిల్‌నాయక్ అనే విద్యార్థి సత్తా చాటాడు. అత్యంత ప్రతిష్టాత్మకమైన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో జాతీయ స్థాయిలో 1,032 ర్యాంకు సాధించాడు. అనిల్ నాయక్ కర్నూలు జిల్లా చిన్నటేకూరులోని అంబేద్కర్ గురుకులంలో ఇంటర్ ఎంపీసీ చదువుతున్నాడు. తల్లిదండ్రులు సురేష్ నాయక్, సరస్వతి బాయి. వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. కుమారుడు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అనునిత్యం శ్రమిస్తున్నారు. ఈ సందర్భంగా అనిల్ నాయక్ మాట్లాడుతూ తన లక్ష్యం ఐఎఎస్ కావడమేనని పేర్కొన్నారు.

కార్పెంటర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-భట్టిప్రోలు


వెంకటేశ్వరరావును సత్కరిస్తున్న దృశ్యం

మండలంలోని వెల్లటూరు గ్రామానికి చెందిన కార్పెంటర్ కోడూరు వెంకటేశ్వరరావు నిరంతరం ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో ఉచితంగా తన సేవలు అందిస్తున్నందుకు గానూ ప్రభుత్వం గుర్తించి.. కార్పెంటర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించిందని ఎంపీపీ డివి లలిత కుమారి అన్నారు. కార్పెంటర్ నియోజకవర్గ అధ్యక్షునిగా ఉన్న వెంకటేశ్వరరావును కార్యదర్శిగా నియమించడం పట్ల సోమవారం ఎంపీపీ కార్యాలయంలో ఆయనను సత్కరించారు. వెంకటేశ్వరరావు నిబద్ధతతో వేతనాన్ని ఆశించకుండా సేవలు అందిస్తూ ఉంటాడని ఆమె కొనియాడారు. కార్యక్రమంలో మల్లేశ్వరరావు ఉన్నారు.

ఉచితంగా నోటుపుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



మాట్లాడుతున్న డీఎస్పీ కిషోర్‌కుమార్

ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవలు అభినందనీయమని ఒంగోలు డిఎస్పీ కిషోర్ కుమార్, సరస్వతి విద్యాసంస్థల అధినేత రమణారెడ్డి కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలు భాగ్యనగర్ 4వ లైన్ వద్ద గల నాలుగో తరగతి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఒంగోలులోని ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టు పిల్లలకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు అజయ్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ సేవా కార్యక్రమానికి ఒంగోలు డిఎస్పీ కిషోర్ కుమార్, సరస్వతి విద్యా సంస్థల అధినేత రమణారెడ్డి, నేటి దిన పత్రిక సూర్య జిల్లా బిఎం నాగేశ్వరావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం జర్నలిస్టు పిల్లలకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ ఒంగోలు వసంత్ కుమార్ పాల్గొన్నారు.

'నీట్' పరీక్ష ఆరోపణలపై

సమగ్ర విచారణ జరిపించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నీట్ పరీక్షపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ)ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వినోద్ డిమాండ్ చేశారు. నీట్ యూజీ 2024 ఫలితాల్లో హర్యానాకు చెందిన ఒకే పరీక్షా కేంద్రంలో ఏడుగురు విద్యార్థులకు ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ రావడం, వారందరికీ 720/720 మార్కులు రావడంతో ఎన్నో అనుమానాలు వస్తున్నాయన్నారు. అదే సెంటర్‌లో పరీక్ష రాసిన జాన్వీ అనే విద్యార్థిని 179 ప్రశ్నలు రాయగా, అందులో 163 కరెక్ట్ అయ్యాయని, ఆమెకు 720/720 ఎలా వచ్చాయనే ప్రశ్నలు తలెత్తాయన్నారు. ఎంతో మంది విద్యార్థులకు సాధ్యం కాని విధంగా 718, 719 మార్కులు వచ్చాయని, ఇది ఎలా సాధ్యమని నెట్టింట ప్రశ్నలు వస్తున్నాయన్నారు. నీట్ పరీక్ష వివాదంపై ఎన్‌టిఏ(నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) వివరణ ఇస్తూ పరీక్షలో సమయం కోల్పోయినట్లు నివేదించిన అభ్యర్థులకు గ్రేస్ మార్కులు ఇవ్వడంతో 718, 719 మార్కులు వచ్చాయని, ఒక ప్రశ్నకు రెండు సరైన సమాధానాలు ఉన్నాయన్నారు. దీంతో రెండు ఆప్షన్లు సరైనవిగా ప్రకటించి.. 44 మంది అభ్యర్థుల మార్కులు 715 నుంచి 720కి పెరిగాయని వివరించిందన్నారు. కొంత మంది విద్యార్థులకు 100 పైగా గ్రేస్ మార్కులు కలిపారన్నారు. ఈనెల 14 న ఫలితాలు విడుదల చేస్తామని ప్రకటించి ఎన్నికల కౌంటింగ్ రోజు జూన్ 4న పరీక్షా ఫలితాలు విడుదల చేయటంతో ఎన్నో సందేహాలు తలెత్తుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్య కేంద్రీకరణలో భాగంగా నీట్ పరీక్షను తీసుకువచ్చి విద్య ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. దేశం మొత్తం ఒకే పరీక్ష ఉండాలని విద్యార్థులపై ఒత్తిడిని పెంచిందని, ఇది రాష్ట్రాల యొక్క హక్కులను కాలరాయటమే అవుతుందన్నారు. నేషనల్ టెస్ట్ ఏజెన్సీ నిర్వహించిన పరీక్షలన్నీటిపై విచారణ జరిపించాలన్నారు. పరీక్ష నిర్వహణలో వైఫల్యం చెందినఈ ఏజెన్సీని రద్దు చేయాలని కోరారు.

ఇసుక అక్రమ తరలింపుపై నిఘా

జాయింట్ కలెక్టర్ చెరుకూరి శ్రీధర్


ఇసుక రీచ్ వద్ద పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

వేమూరు నియోజకవర్గంలోని భట్టిప్రోలు, కొల్లూరు మండలాల పరిధిలో గల కష్ణా నది ఇసుక రీచ్‌ల నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తే ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వాటిని అరికట్టాలని బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ అధికారులను ఆదేశించారు. సోమవారం భట్టిప్రోలు మండలంలోని ఓలేరు కాకుల డొంక మరియు కొల్లూరు మండలంలోని జువ్వలపాలెం గాజులంక గ్రామాల్లో గల ఇసుకరీచ్‌లను ఆయన జిల్లా మైనింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. గత నెల 20న జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఈ రీచ్‌లను సందర్శించి, ఇసుక అక్రమ రవాణాలను అరికట్టేందుకు రెవెన్యూ పంచాయతీరాజ్ శాఖల అధికారులతో ప్రత్యేక నిఘాని ఏర్పాటు చేశారు. ఆనాటి నుండి ప్రతివారం జిల్లా అధికారులు ఇక్కడ పరిస్థితులను పరిశీలించి కింద స్థాయి అధికారులకు తగిన సలహాలు, సూచనలు అందిస్తున్నారు. దీనిలో భాగంగా సోమవారం ఈ రీచ్‌లను పరిశీలించి లోపలికి ఎలాంటి వాహనాలు వెళ్లకుండా అవసరమైన ప్రాంతాల్లో గండ్లు కొట్టి ట్రాక్టర్లు, బండ్ల రాకపోకలు నిరోధించాలని ఆయన ఆదేశించారు. నూతన ప్రభుత్వం ఇసుక పాలసీపై తగిన విధానాన్ని రూపొందించి అమలులోకి తెచ్చేంత వరకు ఈ నిఘాను కొనసాగించాలని తెలిపారు. కార్యక్రమంలో రేపల్లె ఆర్డీవో హేలా షారోన్, మండల తహశీల్దార్ ఐ.ముని లక్ష్మి, సెబ్ అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పిసి, పిఎన్‌డిటి చట్టాన్ని

పటిష్టంగా అమలు చేయండి

- అతిక్రమించిన వారిపై చర్యలు
- అధికారులకు కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో పిసి, పిఎన్‌డిటి(గర్భస్థ శిశు లింగ నిర్ధారణ, నిషేధ చట్టం) చట్టాన్ని పటిష్టంగా అమలుచేయడంతో పాటు అతిక్రమించే వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏఎస్. దినేష్‌కుమార్ వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో ఆయన అధ్యక్షతన పిసి, పిఎన్‌డిటి చట్టం అమలుపై సమీక్షా సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిసి, పిఎన్‌డిటి చట్టంలో అనుమతులు పొందిన స్కానింగ్ సెంటర్స్ ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్వహిస్తున్నారా.. లేదా.. అని తరచూ తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనుమతి పొందిన స్కానింగ్ సెంటర్స్ తిరిగి నిబంధనల ప్రకారం రెన్యువల్ చేసుకుంటున్నారో, లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. స్కానింగ్ సెంటర్స్ అనుమతుల్లో భాగంగా ఈ సమావేశంలో 8 కొత్త దరఖాస్తులను, 8 రెన్యువల్ దరఖాస్తులను ఆమోదించగా ఒక దరఖాస్తును తిరస్కరించారు. సమావేశంలో అదనపు ఎస్‌పి(క్రైమ్) ఎస్‌వి శ్రీధర్‌రావు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి.సురేష్ కుమార్, డాక్టర్ నాగార్జున, సార్ట్ ఎన్జీవో సభ్యులు సరోజని, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.


గుండ్లకమ్మ బ్రిడ్జిపై వర్షపు నీరు నిల్వ ఉన్న దృశ్యం

వంతెనపై నిలిచిన వర్షపునీళ్లు

ప్రజాశక్తి - అద్దంకి

అద్దంకి నుండి గుండ్లకమ్మ బ్రిడ్జి వైపుకు ప్రతినిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. ఈ బ్రిడ్జిపై నుండి గిద్దలూరు, బేస్తవారిపేట, నంద్యాల, శ్రీశైలం తదితర ప్రాంతాలకు నిత్యం వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయి. ఇటీవల కాలంలో చిరుజల్లులు కురుస్తుండటంతో గుండ్లకమ్మ బ్రిడ్జిపై వర్షపు నీరు నిల్వ ఉండి పాదచారులు, వాహనచోదకులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. సంబంధిత రహదారుల భవనాల శాఖ అధికారులు పట్టించుకో వడంలేదు. గతంలో నెలకు ఒకసారి బ్రిడ్జిపైనున్న మట్టిని తొలగిస్తూ ఉంటారు. ఇటీవల కాలంలో ఆ పనులు మరచారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వర్షపు నీరు నిల్వ ఉండడంతో పాదచారులు బురద నీటిలో నడవాల్సి వస్తుందని చెబుతున్నారు. వాహన చోదకులైతే మాత్రం ఇటీవల కాలంలో బ్రిడ్జిపై గుంతలు ఏర్పడడంతో వర్షపు నీరు గుంతల్లో చేరడంతో గుంతలు కనిపించక వాహనాలు క్రింద పడిన సందర్భాలు ఉన్నాయి. వర్షపు నీటిని అలాగే వదిలేస్తే వంతెనకూ ప్రమాదం ఏర్పడుతుంది. సంబంధిత అధికారులు గుండ్లకమ్మ బ్రిడ్జిపైనున్న మట్టిని తొలగించి వర్షపు నీరు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


ఎంఇఒ హరిబాబును సత్కరిస్తున్న ఎంపిపి విజయనిర్మల

అభివృద్ధికి అధికారులు కృషి చేయాలి

ప్రజాశక్తి - నిజాంపట్నం

మండలంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. రేపల్లె ఎంఎల్ఎగా హ్యాట్రిక్ విజయం సాధించిన అనగాని సత్యప్రసాద్‌కు ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల, వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన అభివృద్ధి, ప్రభుత్వ పథకాల ప్రగతి నివేదికలను వివరించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కలిసి పని చేసినప్పుడే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. అందుకు గట్టి కృషి చేయాలని ఎంపీపీ సూచించారు. గ్రామాల్లోని ప్రజల సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి మౌళిక వసతులు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పంట కాల్వలు ఆధునీకరించి సాగుకు సిద్ధం చేయాలని సూచించారు. మురుగునీటి పారుదల వ్యవస్థ అభివృద్ధి చేయడంతోపాటు మురుగు కాల్వలు శుభ్రం చేయించి పారిశుధ్యం మెరుగుపర్చాలని చెప్పారు. సమావేశంలో గుర్తించిన సమస్యలను సత్వరమే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంఇఒగా పనిచేస్తున్న కొలసాని హరిబాబు ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా అయనకు ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల, వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు, ఎంపీటీసీ, సర్పంచులు ఘనంగా సత్కరించారు. విద్యా శాఖలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. సమావేశంలో మండల పరిషత్ కార్యాలయం ఎఓ డి రమేష్, వైస్ ఎంపీపీ ఉన్నవ వెంకటేశ్వరరావు (చంటి), ఎంపీటీసీ నాజర్ ఖాన్, అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.